# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక

CONTACT
9948686969
9676333440



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 540 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :12 మంగళవారం 25 ఫిబ్రవరి 2025 DIGITAL EDITION


# బీఆర్ఎస్, బీజేపీతో చీకటి ఒప్పందం

ప్రజా గొంతుక డెస్క్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ చీకటి ఒప్పందం చేసుకుని బీజేపీకి మద్దతు ఇస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి మంచిర్యాలలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రసంగించారు.తెలంగాణలో గెలిచిన 8 మంది బీజేపీ ఎంపీలు రాష్ట్రానికి ఏం తెచ్చారు. తుమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్ట్ కట్టేందుకు అనుమతులు తెచ్చారా..? గ్రాడ్యుయేట్ లు ఓటు వేసే ముందు ఒకసారి ఆలోచించాలి. ఎన్నికల్లో పోటీ చేసేందుకు బీఆర్ఎస్ కు అభ్యర్థులే లేరు. కానీ ఎన్నికల్లో మమ్మల్ని ఓడించాలని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. కాంగ్రెస్ ను ఓడించాలని అంటున్న బీఆర్ఎస్ మరి ఎవర్నీ గెలిపించడానికి ప్రయత్నిస్తున్నారో చెప్పాలి. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత ఎవరికీ ఓటు వేస్తారో ఆలోచించండి. నా మాటలు నిజమని నమ్మితేనే మాకు ఓటు వేయండి' అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేసే బాధ్యతను మేం తీసుకున్నాం. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తున్నాం. ఏడాది తిరిగే లోపు రూ. 2.25లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చాం. గత పదేళ్లలో కేసీఆర్ ఏనాడైనా స్వయం సహాయక బృందాల గురించి పట్టించుకున్నారా..? ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్, హరీష్ రావును ఎందుకు అరెస్ట్ చేయడం లేదని బండి సంజయ్ అంటున్నారు. విదేశాల్లో ఉన్న ప్రభాకర్ రావు, శ్రవణ రావులను దేశానికి రాకుండా కాపాడేది బండి సంజయ్ కాదా..? వాళ్లను రప్పిస్తే 48 గంట్లలో కేటీఆర్ ను జైలులో పెడతామనే కదా ప్రభాకర్ రావు, శ్రవన్ రావు రాకుండా కాపాడుతున్నారు' అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.




# ఇక రాను..
## తేల్చిచెప్పేసిన జగన్

ప్రజా గొంతుక డెస్క్ అసెంబ్లీలో అధికార కూటమి ప్రచారం చేస్తున్నట్లుగా విపక్షం వైసీపీ సింగిల్ డే షోకే పరిమితం అయిపోయింది. సభలో తాము అడిగినట్టుగా ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదని ఆరోపించిన వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇకపై అసెంబ్లీ సమావేశాలకు హాజరు కారాదని నిర్ణయించారు.సమావేశంలోనే ఇకపై అసెంబ్లీ సమావేశాలకు హాజరు కారాదని జగన్ నిర్ణయించారు.ఈ సమావేశంలో జగన్ సంచలన వ్యాఖ్యలు చేసినట్టుగా సమాచారం. తాను ఇంకో 30 ఏళ్ల పాటు రాజకీయాల్లో ఉంటానని జగన్ అన్నారు. తనతో పాటు నడిచే వారే తన వారని కూడా ఆయన వ్యాఖ్యానించారు. సభలో వైసీపీకి ప్రధాన ప్రతిపక్ష హోదా ఇచ్చే ఆలోచనలో కూటమి సర్కారు లేదని ఆయన తెలిపారు. సభలో వైసీపీకి ఆ హోదా ఇవ్వకపోతే%ా% ప్రజా క్షేత్రంలోకి వెళ్లి తేల్చుకుందామని ఆయన అన్నారు. ఈ కారణంగానే ఇకపై వైసీపీ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కారాదని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.



# మార్చి 31లోపు రైతులందరి ఖాతాల్లో 'రైతు భరోసా

ప్రజా గొంతుక డెస్క్ మార్చి 31 లోపు రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. మంచిర్యాలలో జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళన సభ వేదికగా సీఎం రేవంత్ ఈ ప్రకటన చేశారు.రాష్ట్రంలో మూడెకరాల భూమి ఉన్న రైతులకు ప్రభుత్వం రైతు భరోసా నిధులు ఇప్పటికే జమ చేసిన సంగతి తెలిసిందే. రూ. 1,230.98 కోట్లను ప్రభుత్వం రైతుల అకౌంట్లలో వేసింది.దీంతో ఇప్పటి వరకు మొత్తం 44.82 లక్షల మంది రైతులకు రూ. 3,487.82 కోట్ల రైతు భరోసా నిధులు అందాయి. జనవరి 26న పైలెట్ ప్రాజెక్టు కింద ప్రతి మండలంలో ఒక గ్రామానికి రూ. 568.99 కోట్ల రైతు భరోసా నిధులు జమ చేసి ఈ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. ఫిబ్రవరి 5న రాష్ట్రవ్యాప్తంగా ఒక ఎకరం వరకు ఉన్న 17 లక్షల మంది రైతులకు చెందిన 9.29 లక్షల ఎకరాల భూమికి గాను రూ. 557.54 కోట్లు జమ చేశారు.



# తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ ఎన్నికలు..

ప్రజా గొంతుక డెస్క్ ఏపీ,తెలంగాణలో మళ్లీ ఎన్నికలకు తెరలేచింది. ప్రస్తుతం జరుగుతున్న మూడు ఎమ్మెల్సీ ఎన్నికలకు ఇప్పటికే ముహూర్తం ఖరారు కాగా.. మరో నాలుగు రోజుల్లో పోలింగ్ జరగనుంది.ఇక, ఇప్పుడు తాజాగా ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల అయింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయడం గమనార్హం. దీని ప్రకారం.. ఏపీలో ఐదు స్థానాలకు, తెలంగాణలో ఐదు స్థానాలకు పోలింగ్ జరగనుంది.దీనికి సంబంధించిన నోటిఫికేషన్ మార్చి 3న విడుదల కానుంది. అదే నెల 20న పోలింగ్ జరగనుంది. ఇక, కౌంటింగ్ కూడా అదే రోజు చేపడతారు. మొత్తం ఐదు కూడా ఎమ్మెల్యే కోటాలోవే కావడం గమనార్హం. వీరిని పూర్తిగా ఎమ్మెల్యేలే ఎన్నుకోనున్నారు. దీంతో వీటికి కూడా ప్రాధాన్యం ఏర్పడింది





# పీఎం కిసాన్ నిధులు విడుదల

ప్రజా గొంతుక డెస్క్ అన్నదాతలకు పెట్టుబడి సాయం అందించే ఆశయంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న పీఎం-కిసాన్ నిధులు సోమవారం జమయ్యాయి.ఈ పథకం కింద 19వ విడత నిధులను నేడు ప్రధాని మోదీ విడుదల చేశారు. బిహార్‌లోని భాగల్‌పుర్‌లో జరిగిన కార్యక్రమంలో భాగంగా 'పీఎం కిసాన్ సమ్మాన్ నిధి' కింద ఈ నిధులు విడుదల చేశారు. తాజాగా విడుదల చేసిన రూ. 22వేల కోట్లతో 9.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది.రైతులకు ఏటా ఒక్కో విడత రూ. 2వేల చొప్పున మూడువిడతల్లో రూ. 6వేల సాయం అందించే "పీఎం కిసాన్" పథకాన్ని కేంద్రం 2019 ఫిబ్రవరి 24న ప్రారంభించింది. ఇప్పటివరకు 11 కోట్లమంది రైతులకు 18 వాయిదాల్లో రూ. 3.46లక్షల కోట్లు అందజేసింది.




# ఫలించిన చంద్రబాబుప్రయత్నాలు.

ప్రజా గొంతుక డెస్క్ ఏపీలో మిర్చి రైతులను ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు చేసిన ప్రయత్నాలు ఫలించాయి. ఆయన రాసిన లేఖకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తూ శుభవార్త చెప్పింది.క్వింటా మిర్చికి రూ. 11,781 ఇవ్వాలని పేర్కొంటూ ఉత్తర్వులు జారీ చేసింది.మార్కెట్ ఇంటర్‌వెన్షన్ స్కీమ్ కింద కేంద్ర ప్రభుత్వం ఈ ధర ప్రకటించింది. 2.58లక్షల మెట్రిక్ టన్నుల మిర్చి సేకరణకు అవకాశం కల్పించింది. నెలపాటు ఈ ఉత్తర్వులు అమల్లో ఉండనున్నాయి. మిర్చి రైతుల ఇబ్బందులపై ఇటీవల సీఎం చంద్రబాబు కేంద్రానికి లేఖ రాయడంతో పాటు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తోనూ మాట్లాడారు. ఈ నేపథ్యంలో కేంద్రం మిర్చికి ధర ప్రకటించింది.



# కాంగ్రెస్ వదిలినా.. బీజేపీ వదలదు

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసును సీఎం రేవంత్ రెడ్డి నిర్వీర్యం చేస్తున్నారని కేంద్ర మంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆరోపించారు.కేసును సీబీఐకి అప్పగించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కేసు ఎలా ముందుకు వెళ్లదో తాము చూస్తామన్నారు. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసును కాంగ్రెస్ పార్టీ వదిలినా.. బీజేపీ మాత్రం వదిలే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. సోమవారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. చీకటి ఒప్పందాలు చేసుకునే సంప్రదాయం కాంగ్రెస్ పార్టీకే ఉందన్నారు.మజ్లీస్, బీఆర్ఎస్, కమ్యూనిస్ట్ పార్టీలతోనే కాకుండా దేశ వ్యతిరేక శక్తులతో సైతం ఈ కాంగ్రెస్ పార్టీ చీకటి ఒప్పందాలు చేసుకుందని గుర్తు చేశారు.



## మెగా పశువైద్య శిబిరం రాపల్లి గ్రామంలో విజయవంతం



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుబోనకల్ మండలంలోని రాపల్లి గ్రామం నందు పశుగణాభివృద్ధి సంస్థ వైరా ఆధ్వర్యంలో నిర్వహించిన పశు వైద్య శిబిరాన్ని మండల పశు వైద్యాధికారి డాక్టర్ అన్వేష్ ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మేలు జాతి దూడల ప్రదర్శన.మరియు ఉచిత నట్టలనివారణ మందులు త్రాగించడం జరిగినది.అధిక దిగుబడి నిచ్చే పాల ఉత్పత్తి దారులకు పాలపోటీలు. వారికి ఉచిత మినరల్ మిక్చర్ మరియు కాల్షియం టానిక్స్ ఇవ్వడం జరిగినది. పాల పోటీలలో మరియు దూడల ప్రదర్శన పాల్గొన్న రైతులకి బహుమతులు ఇవ్వటం జరిగింది.గర్భకోశ వ్యాధి నివారణ పరీక్షలు నిర్వహించి వాటికి ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమాన్ని గ్రామ పశు పోషకులు మరియు వైరా పశు గణాభివృద్ధి సంస్థ మోతుకూరి వెంకటేశ్వర్లు సూపర్వైజర్. గ్రామ సెక్రెటరీ యన్.వెంకటరమని. లైవ్ స్టాక్ అసిస్టెంట్ జి.నాగేంద్ర కుమార్,బి రవికిష్ణ. గ్రామ పశుమిత్ర బంధం త్రివేణి, అలాగే మండలంలో పనిచేసే గోపాల్ మిత్రులు నాగులు మీరా వాసు,నాగేశ్వరావు,ప్రవీణ్, సురేష్ పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న టి.పి.సి.సి

### సభ్యులు పి.ఎ.సి.ఎస్. చెర్మెన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి గారు.



ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 24, కొండమల్లేపల్లి.

కొండమల్లేపల్లి పట్టణంలో మాజీ ఎం.పి.టి.సి మూడవత్ పాండు నాయక్ గారి నూతనంగా నిర్మించిన గృహ ప్రవేశ కార్యక్రమానికి విచ్చేసి శుభాకాంక్షలు తెలిపిన. టి.పి.సి.సి సభ్యులు %ం% పి.ఎ.సి.ఎస్ చెర్మెన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి గారు వారితో కొండమల్లేపల్లి మాజీ సర్పంచ్ కుంబం శ్రీనివాస్ గౌడ్, సి.ఎ.పల్లి మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు, పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ మూడవత్ శంకర్ కూర సైదులు,అందుగుల లింగయ్య ఐతపాక సుమన్ శ్రీను హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు వారితో ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## ప్రజా గొంతుక రిపోర్టర్ నక్కల శ్రీనివాసరావు...



రేపు అనగా 25.02.2025 న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం, మల్లెల మడుగు గ్రామంలో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించిన అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన జరిగి రేపటికి మూడు ఏళ్ళు కావున విగ్రహం దగ్గర పలు కార్యక్రమాలు కలవు, కావున గ్రామస్తులు, ఆయన అభిమానులు పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరుతున్నాం......... అంబేద్కర్ అభిమానులు



## ప్రజా గొంతుక రిపోర్టర్ నక్కల శ్రీనివాసరావు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,ఆటోలకు పోలీస్ శాఖ ఇచ్చిన కొత్త స్టిక్కర్లు అంటించాలి. పాత నంబర్లు తొలగించాలిభద్రాచలంలో కొన్ని రోజుల క్రితం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల అందరికీ కొత్త నంబర్ స్టిక్కర్లు అందించడం జరిగింది. అడ్డవారిగా ఒకొక్క అడ్డాకు వారి స్టిక్కర్లు అందించడం జరిగింది. కానీ కొంతమంది ఆటో డ్రైవర్లు ఇంతవరకు కొత్త స్టిక్కర్లు అంటించకుండా పాత నెంబర్లతోటే తిరుగుతున్నారు. ఆటో డ్రైవర్ అందరూ తప్పనిసరిగా కొత్త స్టిక్కర్లు అంటించాలని లేనిచో చలానాలు వేయడం జరుగుతుందని తెలిపారు.



## ప్రజా గొంతు రిపోర్టర్ నక్కల శ్రీనివాస్ రావు..

భద్రాద్రి కొత్తగూడెం ములకలపల్లి మండలం పూసూగూడెం గ్రామపంచాయతీ... సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ లు పరిశీలించిన మంత్రి తుమ్మల .. ముల్కలపల్లి మండలం పూసుగూడెం పంప్ హౌస్ డెలివరి పాయింట్ కాల్వల పరిశీలన ఇంజినీరింగ్ అధికారులతో కలసి సైట్ విజిట్..యాతాలకుంట టన్నెల్ పనులు డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ పనులు పై సమీక్ష%అశీ.

## మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

### ( పెద్ది సుదర్శన్ రెడ్డి )



వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ), 24 ఫిబ్రవరి 2025. భారీగా పడిపోతున్న మిర్చి ధరల పైన సమీక్షించాలని,మార్కెట్లో ప్రస్తుతం మిర్చి కి లభిస్తున్న ధరతో పాటు రైతులకు అదనంగా క్వింటాలు కు 10000 చెల్లించాలని ,కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు మిర్చి రైతుల ఆవేదన పట్టదా ! అని, మిర్చి ఎగుమతుల పైన సమీక్షించాలని , రైతులకు మద్దతు ధరపైన తక్షణమే చర్యలు చేపట్టాలనిబిఆర్ఎస్ పార్టీ నేత , మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి వివరణ ఇచ్చాడు. మార్కెట్లో రోజు రోజుకు భారీగా పడిపోతున్న మిర్చి ధరను చూసి రైతులు తీవ్రఆందోళనకు గురి అవుతున్నారు, మిర్చి పంటలకు వస్తున్న అనేకమైన తెగుళ్లను , వ్యాధులను అరికట్టడానికి రైతులు అప్పులూ చేసి పెట్టుబడీ పెట్టి పంటపండించి మార్కెట్ కి తీసుకుళ్తే రైతులకు కనీసం గిట్టుబాటు ధర కూడా లభించడం లేదని ,ఊహించని రీతిలో ధరలు పాతాళంలోకి పడిపోతున్నాయని, కొనుగోలుదారులు మరియు మార్కెట్ మాయజాలంతో రైతులకు తీవ్ర నష్టం జరుగుతున్న ఎలాంటి స్పందన లేకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను పట్టించుకోవడం లేదని,రైతులు పండించిన అన్ని పంటలకు మద్దతు ధర చెల్లిస్తామని ,రైతులకు అండగా ఉంటామని ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రోజు మిర్చి రైతుల విషయంలో చేతులెత్తేసింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చి ధరల విషయంలో ముందు చూపు లేకుండా వ్యవహరిస్తున్నాయి గత ఏడాది రైతులు పండించిన మిర్చి కోల్డ్ స్టోరేజీలో ఉన్నదని తెలిసి కూడా ఈ సంవత్సరం రైతులకు మద్దతు ధర రావడానికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రభుత్వ యొక్క నిర్లక్ష్య ధోరణి స్పష్టంగా కనబడుతుందని,గత రెండు నెలలుగా మిర్చి రైతులు మద్దతు ధర లేక అల్లాడుతున్నారని, మార్కెట్లో వ్యాపారస్తులు కొనుగోలు చేయడం లేదని,మీర్చిదరలు పడిపోతున్నవి అని మీడియా మరియు ప్రతిపక్షాలు చెబుతున్న , రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని,అంతర్జాతీయంగా నాణ్యతతో కూడిన మిర్చిని వరంగల్ మరియు తెలంగాణ జిల్లాల రైతులు పండిస్తున్నా మార్కెట్లో మిర్చికి కనీస మద్దతు ధర రాకపోవడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వలు భాధ్యత వహించాలని,రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి మిర్చి రైతుల కష్టాలు తెలియజేయకపోవడ%శీ%, వ్యాపారస్తులతో మార్కెట్ అధికారులతో ధరలపైన సమీక్ష చేయకపోవడమే దీనికి ప్రధాన కారణమని, మిర్చి పండించిన రైతులు ఎవరు అధైర్య పడవద్దని బిఆర్ఎస్ పార్టీ మీకు ఆ అండగాఉంటుందని,మిర్చికి మద్దతు ధర వచ్చే విధంగా పోరాటం చేస్తుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే మిర్చి రైతులను ఆదుకోవాలని, మద్దతు ధర చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామని వివరణ ఇచ్చారు.

## యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారితో కలిసి దర్శించుకున్న దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.





ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 23,కొండమల్లేపల్లి.యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయ బంగారు విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవంలో ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి దంపతులతో కలిసి మహా కుంభాభిషేక సంప్రోక్షణ కార్యక్రమంలో పాల్గొని, శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వేదపండితుల ఆశీర్వచనం పొందిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.వానమామలై మఠం పీఠాధిపతులు రామానుజ జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో పూజాది కార్యక్రమాల మధ్య ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు బంగారు విమాన గోపురాన్ని ఆవిష్కరించారు.అంగరంగ వైభవంగా సాగిన ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారు, లోక్‌సభ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గారు, శాసనసభ్యులు వేముల వీరేశం , కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు, రాష్ట్ర డైరీ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి గారు ,ఇతర ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గారితో పాటు దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## చర్ల మండల కవులకు ఘన సత్కారం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం లో పాల్ రాజ్ ఇంజనీరింగ్ కాలేజ్ లో ఐఎస్ఓ గుర్తింపు పొందిన శ్రీ శ్రీ కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్ నేతృత్వంలో శ్రీ శ్రీ కళావేదిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ 144వ కవి సమ్మేళనంలో చర్ల మండలానికి చెందిన ప్రముఖ తెలుగు కవులు తంగెళ్ళ పల్లి శంకరాచారి,లక్ష్మణ్ కుమార్,తోకల సాంబ శివారవు,కవులుగా కీర్తి ని ఉన్నతమైన పేరును తెచ్చిపెడుతూ ఎంతో మంది కవులకు కళాకారులకు ప్రోత్సాహం ఇస్తూన్నందుకు గాను డాక్టర్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,తాళ్ళూరి పంచాక్ష రయ్యగా,కొత్తపల్లి ఆంజనేయులు కొందరు ప్రముఖుల చేతుల మీద ఘనంగా ఘన సత్కారం జరిగింది.. కరచాల ధ్వనులతో చర్లకు చెందిన ముగ్గురు ప్రముఖ కవులను సుదూర ప్రాంతాల నుండి వచ్చిన కవులు అభినందనలు తెలియ పరిచారు. తంగెళ్ళపల్లి శంకరా చారి, లక్ష్మణ్ కుమార్ చర్ల, తోకల సాంబశివరావు కవులుగా గుర్తింపు పొందడమే కాక ఇతర కవులను కళాకారులను ప్రోత్సహిస్తున్నందుకు చర్ల మండలానికి మంచిపేరు తెస్తున్నందుకు చర్ల ప్రజలు అధికారులు రాజకీయ నాయకులు అభినందనలు తెలియ తెలియజేశారు.

## రోడ్డు విస్తీర్ణ పనుల్లో గృహాలు కోల్పోతున్న వారికి నష్టపరిహారం చెల్లించాలి

ప్రొద్దుటూరు గ్రామ ప్రజలు.... ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



లిబోనకల్ మండలం రావినూతల గ్రామం నుంచి చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామం వరకు ఆర్ అండ్ బి రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఆర్ అండ్ బి రహదారి ప్రొద్దుటూరు గ్రామం మధ్యలో నుంచి వెళ్తుంది ఈ రహదారి వెడల్పును 50 అడుగులకు పెంచడం వలన ప్రొద్దుటూరు గ్రామంలో రోడ్డు వెంబడి ఉన్న సామాన్య మధ్యతరగతి పేదవారి 139 గృహాలు బావులు చాలావరకు పోతున్నాయి దీనివలన గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది ఈ రహదారి వెడల్పును 50 అడుగుల నుంచి 28 అడుగులకు తగ్గించాలి అని రోడ్డు విస్తరణలో గృహాలు కోల్పోతున్న గ్రామ ప్రజలకు నష్టపరిహారం ఇప్పించాలని రావినూతల గ్రామం నుంచి మొదలు పెట్టాల్సిన రహదారిని ప్రొద్దుటూరు గ్రామం నుంచి మొదలుపెట్టడం ఏంటని గ్రామ ప్రజలు వాపోతున్నారు ఈ సమస్య గురించి ప్రొద్దుటూరు గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్ ని ఆర్ అండ్ బి ఎస్ సి ని కలిసి వినతి పత్రం అందించడం జరిగినది దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ప్రొద్దుటూరు గ్రామం మధ్యలో నుంచి వెళ్తున్న ఆర్ అండ్ బి రోడ్డు వెడల్పును తగ్గించడానికి కృషి చేస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చినారు.

# ప్రముఖులకు బుగ్గ దేవుని

## కల్యాణనికి రావాలని ఆహ్వానపత్రిక అందజేత.

### ఆలయం కమిటీ ఆధ్వర్యంలో పంపిణి







ప్రజాగొంతుక వెబ్ న్యూస్.రామారెడ్డి. ప్రతినిధి కరుణాకర్ కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం. మద్దికుంట గ్రామం లో స్వయం బుగ్గ రామలింగేశ్వర స్వామి కల్యాణనికి రావాలని ప్రభుత్వ సలహాదారులు శ్రీ మహమ్మద్ షబ్బీర్ ఆలీ కి మరియు ఇతర ప్రముఖులకు కల్యాణ పత్రిక ఇచ్చారు.ఆలయ కమిటీ ప్రత్యేకంగా ఇచ్చారు తప్పకుండ రావాలి అని ఆలయ కమిటీ సభ్యులు కోరారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ గ్రామం అధ్యక్షులు. దుంపల. బాలరాజు. నర్సారెడ్డి. ఓబీసీ. మండల అధ్యక్షులు. మద్దికుంట బండి ప్రవీణ్ హన్మారెడ్డి. లింగం చారీ. తోట లింగం. తదితరులు పాల్గొన్నారు

# కొత్త మద్యం బ్రాండ్లు.!



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాదరఖాస్తులను ఆహ్వానించిన సర్కారురాష్ట్రంలో కొత్త దేశీయ,విదేశీ లిక్కర్ బ్రాండ్లు రానున్నాయి.ఈ మేరకు ప్రభుత్వం కొత్త మద్యం బ్రాండ్ల సరఫరాకు అవకాశం కల్పించింది.రాష్ట్రంలో ఇప్పటి వరకు విక్రయాలు జరపని మద్యం కంపెనీలు,ఇప్పటికే సరఫరా చేస్తున్నా రిజిస్టర్ చేసు కోని బ్రాండ్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తూ తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్(టీజీబీసీఎల్) నోటిఫి కేషన్ జారీ చేసింది.మార్చి 15 వరకు దరఖాస్తులను స్వీకరిరె7చనున్నట్లు ఆ నోటిఫికేషన్లో పేర్కొంది.అయితే.కొత్త బ్రాండ్ల విషయంలో నూతన విధా నంలో ముందుకు వెళ్తుంది. దాంతో దరఖాస్తులు గడువు ముగిశాక.10 రోజుల పాటు ఆన్లైన్లో బహిరంగ విచారణ జరపనుంది.ఈ క్రమంలో ఏదైనా కంపెనీపై అభ్యంతరాలు వస్తే.చర్యలు తీసు కోవడంతోపాటు.ఆ బ్రాండ్ను బ్లాస్టో పెట్టేలా చర్యలు తీసుకోనుంది. అంతేకాకుండా.. రాష్ట్రంలో సర ఫరా చేసేందుకు ఆసక్తి చూపే కంపెనీలు.. ఇప్పటికే సరఫరా చేస్తున్న రాష్ట్రాల్లో తమ మద్యం అమ్మకాలు, నాణ్యత ప్రమాణాలకు సంబంధించి ఇబ్బందుల్లేవని,తమ కంపెనీలపై ఎలాంటి ఆరోపణలు లేవని నిరా రించేలా.ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల నుంచి సర్టిఫికె ట్ను జతచేయాల్సి ఉంటుందని నూతన విధానం నిబంధనల్లో స్పష్టం చేసింది. గతంలో 'సోం' బీర్ల కంపెనీ అనుమతులపై వివాదం చోటుచేసుకున్న నేప థ్యంలో ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. కొత్త బ్రాండ్లే కాకుండా.ఇప్పటికే మద్యాన్ని సరఫరా చేస్తున్న కంపె నీలు కూడా కొత్త బ్రాండ్ల కోసం దరఖాస్తు చేసుకోవ చ్చని టీజీబీసీఎల్ సూచించింది. ప్రస్తుతం తెలంగాణలో 53 కంపెనీలు మద్యాన్ని, బీర్లను సరఫరా చేస్తు న్నాయి. వీటిల్లో దేశీయ, విదేశీ బ్రాండ్లు కూడా ఉన్నాయి.



# కామారెడ్డి అడిషనల్ కలెక్టర్

## శ్రీ బుగ్గ రామ లింగేశ్వర స్వామి కల్యాణ ఆహ్వాన పత్రిక అందజేత

రామారెడ్డి ప్రజాగొంతుక ప్రతినిధి ప్రముఖులకు బుగ్గ దేవుని కల్యాణనికి రావాలని ఆహ్వానపత్రిక అందజేత.ఆలయం కమిటీ ఆధ్వర్యంలో పంపిణి రామారెడ్డి. ప్రతినిధి కరుణాకర్ కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం. మద్దికుంట గ్రామం లో స్వయం బుగ్గ రామలింగేశ్వర స్వామి కల్యాణనికి రావాలని ప్రభుత్వ సలహాదారులు శ్రీ మహమ్మద్ షబ్బీర్ ఆలీ కి మరియు ఇతర ప్రముఖులకు కల్యాణ పత్రిక ఇచ్చారు.ఆలయ కమిటీ ప్రత్యేకంగా ఇచ్చారు తప్పకుండ రావాలి అని ఆలయ కమిటీ సభ్యులు కోరారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ గ్రామం అధ్యక్షులు. దుంపల. బాలరాజు. నర్సారెడ్డి. హన్మారెడ్డి. లింగం చారీ. తోట లింగం. తదితరులు పాల్గొన్నారు



# అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ కు వినతిపత్రం.టీ.డబ్ల్యూ.జె.ఎఫ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాభద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో టి.డబ్ల్యూ.జే.ఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా.పెండింగ్లో ఉన్న జర్నలిస్ట్ ఇండ్ల సమస్యలను పరిష్కరించాలని, అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని,ఇండ్లు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని,జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పూదోట సూరిబాబు,జి వెంకటేశ్వర్లు,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రామిశెట్టి సైదయ్య, రాజేందర్,సీనియర్ పాత్రికేయులు నేరెళ్లకుంట సుధాకర్ రావు,శివనాగిరెడ్డి,మధులిక,మాణికల సీతయ్య,రాధాకృష్ణ,కుంజా వెంకటేష్, గోపి,ఆకుల శివ,రమేష్ నాగరాజు,రబ్బాని,రాందాసు,జీవన్ శివ సుధీర్,రాఘవేందర్ రావు,వీర రాఘవయ్య,భాషిదు,తదితరులు పాల్గొన్నారు.




## వంతెనను వెంటనే పునర్ నిర్మించాలి.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం సుందరయ్య కాలనీలో కుంగిపోయిన వంతెనను వెంటనే పునర్నిర్మాణం చేయాలి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథ డిమాండ్ చర్ల మండలంలో గల సుందరయ్య కాలనీ నుండి వీరాపురం వరకు గోదావరి లంకలకు తారు రోడ్డు నిర్మాణానికి 80 లక్షల కి పైగా భద్రాచలం గిరిజన అభివృద్ధి సంస్థ ఐటీడీఏ భద్రాచలం వారు మంజూరు చేయగా రోడ్డు నిర్మాణం చేపట్టారు ఈ నిర్మాణంలో రోడ్డు నాణ్యత లేదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద మండల కార్యదర్శి పాలెం సుక్కయ్య అధ్యక్షతన ధర్నా నిరసన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో హాజరైన పార్టీ డివిజన్ నాయకులు సాయన్న మాట్లాడుతూ ప్రజల సొమ్ముని కాంట్రాక్టర్లు జేబులు నింపుకుంటున్నారని గ్రామాల అభివృద్ధి కోసం ఐటిడిఏ వారు నిధులు కేటాయిస్తుంటే రోడ్లు వంతెనలు నాణ్యత లేకపోవడం వల్ల కుంగిపోయాయని సుందరయ్య కాలనీ గ్రామం ఎంట్రన్స్ లోనే ఉన్న వంతెన కూలిపోయిందని ఈ వంతెన ను అధికారులు పట్టించుకోరా అని ప్రశ్నించారు.వెంటనే ఆ వంతెన పునర్ నిర్మించాలని అధికారులను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో లక్ష్మి కాక పార్వతి.పెద్దారపు సత్యం.కారం వెంకటరామరాజు.సుంకర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డి ని గెలిపించుకుందాం




ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్ ఉపాధ్యాయ,అధ్యాప సంఘాల సంయుక్త సమావేశం చౌటుప్పల్ లో నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య మాట్లాడుతూ ఈనెల 27న జరిగే నల్గొండ- వరంగల్ -ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అలుగుబెల్లి నర్సిరెడ్డి ని గెలిపించాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కావాలన్నా,ప్రభుత్వ విద్యా రంగం బలోపేతం కావాలన్నా ఉపాధ్యాయ,అధ్యాపకులు ఆత్మగౌరవం పెంపొందాలన్న అలుగుబెల్లి నర్సిరెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు పెండింగ్లో ఉన్న డి ఏ లను వెంటనే చెల్లించాలని, పెండింగ్లో ఉన్న ఆర్థిక సంబంధించిన బిల్లులన్నీ క్లియర్ చేయాలని,కేజీబీవీ లలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సర్వీసు రెగ్యులరైజ్ చేయాలని, మినిమం టైమ్ స్కేల్ ను అమలు చేయాలని, గురుకుల,మోడల్ కేజీబీవీ ఉపాధ్యాయులకు జీరో వన్ జీరో కింద వేతనాలు చెల్లించాలని,హెల్త్ కార్డు మంజూరు చేయాలని,ఐదు రకాల గురుకుల పాఠశాల పనివేలలను శాస్త్రీయబద్ధంగా నిర్ణయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి జి నాగమణి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అలుగుబెల్లి నర్సిరెడ్డి ని మరోసారి గెలిపించాలని ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి ప్రశ్నించే గొంతుక శాసనమండలిలో ఉంటే ఉపాధ్యాయులకే వన్నెతెచ్చే విధంగా ఉంటుందని అన్నారు.టీఎస్ యుటిఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు కొసనం మమత మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగంలో అన్ని వ్యవస్థల అభివృద్ధి కోసం ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పనిచేసే వ్యక్తి అలుగుబెల్లి నర్సిరెడ్డి ని గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో మైనారిటీ గురుకుల పాఠశాలల రాష్ట్ర ఉపాధ్యక్షులు భరత్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల పక్షాన పోరాడే ఏకైక వ్యక్తి నర్సిరెడ్డి ని వారిని గెలిపిస్తే ఉపాధ్యాయుల గెలుపుగా భావిస్తున్నామని అన్నారు. యుటిఎఫ్ పూర్వ జిల్లా కార్యదర్శులు దోనూరు బుచ్చిరెడ్డి,అవ్వారు గోవర్ధన్, కుకుడాల గోవర్ధన్,చౌటుప్పల మండల టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు కంబాల పల్లి శ్రీను, రిటైర్డ్ ఉపాధ్యాయులు అందోజు నాగభూషణాచారి ,పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకునేలా వెసులుబాటు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి.



కరుణాకర్ ఈ నెల 27న నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ పూర్వ జిల్లాలతో కూడిన కరీంనగర్ నియోజకవర్గ పట్టభద్రుల, ఉపాద్యాయుల శాసన మండలి ఎన్నికల పోలింగ్ జరగనున్న సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కునేందుకు వీలుగా ప్రైవేట్ సంస్థలలో పని చేస్తున్న వారికి సంబంధిత యాజమాన్యాలు వెసులుబాటు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27న (గురువారం) ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కొనసాగుతుందని తెలిపారు. జిల్లాలోని వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు, ఇతర అన్ని సంస్థల యాజమాన్యాలు, నిర్వాహకులు తమ సంస్థలలో పని చేసే పట్టభద్రుల నియోజకవర్గాలలో ఓటర్లుగా నమోదైన ఉద్యోగులు, కార్మికులకు ఓటు హక్కు వినియోగించుకునేలా సౌకర్యాలను కల్పించాలని అన్నారు. పోలింగ్ రోజున ఓటు హక్కు కలిగి ఉన్న వారు నిర్ణీత సమయంలోపు ఓటు వేసేందుకు వీలుగా వారికి విధులకు ఆలస్యంగా హాజరు కావడానికి అనుమతించడం, షిఫ్ట్‌ల సర్దుబాటు, తక్కువ పని గంటలు కేటాయించడం వంటి వెసులుబాటు కల్పించాలని కలెక్టర్ ఆయా యాజమాన్యాలకు సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తూ పట్ట భద్రులు, ఉపాద్యాయుల కరీంనగర్ నియోజక వర్గానికి చెందిన ఉద్యోగులు ఓటుహక్కు కలిగియున్న వారు వారి ఓటును వినియోగించుకొనుటకు ప్రత్యేక సాధారణ సెలవు ప్రకటించడం జరిగిందని, ఆయా కార్యాలయాల అధికారులు అట్టి సెలవును మంజూరు చేయవలసిందనీ తెలిపారు.

## రాత్రికి రాత్రే మారిన తత్కాల్ టికెట్ బుకింగ్ కొత్త నియమాలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాభారతీయ రైల్వే తత్కాల్ టికెట్ బుకింగ్ నిబంధనల్లో 2025 సంవత్సరానికి కీలకమైన మార్పులను తీసుకువచ్చింది. రైలు టిక్కెట్లు బుక్ చేసుకోవాలనుకునే ప్రయాణికులు ఇకపై కొత్త నిబంధనలను పాటించాల్సి ఉంటుంది.రైలు సేవలను మరింత సులభతరం చేయడానికి, పారదర్శకతను పెంచడానికి ఈ మార్పులు తీసుకువచ్చినట్లు ఐ.ర్.సి.టి.సి ప్రకటించింది.ఇప్పటివరకు ఉదయం 10:00 గంటలకు ప్రారంభమయ్యే తత్కాల్ టికెట్ బుకింగ్ ఇకపై ఉదయం 11:00 గంటలకు మొదలు కానుంది.ప్రయాణికులు ఈ కొత్త సమయాన్ని గమనించి, తమ బుకింగ్‌కు ముందుగానే సన్నద్ధం కావాలి. తత్కాల్ టిక్కెట్ల కోసం ఏసి,నాన్- ఏసి కోచ్‌లకు ప్రత్యేక కోటాలను నిర్ణయించారు.దీని ద్వారా ప్రయాణికులు తాము కోరుకున్న సీటును పొందే అవకాశాలు మెరుగుపడతాయి.మరోవైపు ఐ.ర్.సి.టి.సి డైనమిక్ ధర విధానాన్ని అమలు చేసింది. టికెట్ డిమాండ్, లభ్యతను బట్టి ధరల్లో హెచ్చుతగ్గులు ఉండేలా చర్యలు చేపట్టనుంది. ఈ విధానం టిక్కెట్లలో పారదర్శకతను పెంచనుంది.తత్కాల్ టికెట్ బుక్ చేసుకునే వారికి ఆధార్ కార్డు తప్పనిసరి చేసింది. నకిలీ టిక్కెట్ల బుకింగ్‌ను నివారించేందుకు ఈ కొత్త నిబంధన అమలు చేయబడింది. ఇప్పటివరకు తత్కాల్ టిక్కెట్ రద్దుపై కఠిన నిబంధనలు ఉండేవి.అయితే, కొత్త మార్పుల ప్రకారం 24 గంటల ముందుగా టికెట్ రద్దు చేసిన ప్రయాణికులకు అధిక వాపసు లభించేలా ఐ.ర్.సి.టి.సి మార్పులు చేసింది.ఈ కొత్త నిబంధనలతో తత్కాల్ టికెట్ బుకింగ్ మరింత సులభతరం అవుతుందని, ప్రయాణికులు ముందుగానే తెలుసుకుని తమ ప్రయాణ ప్రణాళికను సజావుగా చేసుకోవాలని ఐ.ఆర్.సి.టి.సి సూచించింది.కాబట్టి రైలు ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించి టికెట్ బుక్ చేసుకోగలరు.



# హైదరాబాద్ ఏ బయోసైన్స్ హబ్

### అమెజాన్ సంస్థ కార్యాలయం ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :- అమెరికాలోనే అతి పెద్ద బయో టెక్నాలజీ కంపెనీ ఆమ్జెన్ హైదరాబాద్‌లో తమ న్యూ టెక్నాలజీ, ఇన్నోవేషన్ సైట్‌ను ప్రారంభించింది. సోమవారం హైటెక్‌సిటీ సమీపంలోని అమ్జెన్ కార్యాలయ ప్రాంగణంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు అమ్జెన్ ఇన్నోవేషన్ సైట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవంలో పాల్గొన్న యూఎస్ కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ యూఎస్-ఇండియా రిలేషన్స్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.తాను మహా కుంభమేళాలో పాల్గొన్నట్లు చెప్పారు. త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం ఆచరించడం గొప్ప అనుభూతిని ఇచ్చిందని, ఇంక్రెడిబుల్ ఇండియా అంటూ హర్షం వ్యక్తం చేశారు. భారత ప్రధాని మోడీ ఇటీవల అమెరికా పర్యటనలో ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్‌ను కలిశారని గుర్తుకు చేశారు. ఎన్నో ద్వైపాక్షిక చర్చలు జరిపారని వివరించారు. హైదరాబాద్‌లో ఆమ్జెన్ కంపెనీ విస్తరించాలనుకోవడం యూఎస్-ఇండియా రిలేషన్స్‌కి చక్కని ఉదాహరణ అని కొనియాడారు. ఇక బయెటెక్నాలజీ, డిజిటల్ ఇన్నొవేషన్‌లో హైదరాబాద్ వేగంగా డెవలప్ అవుతోందని జెన్నిఫర్ లార్సన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, ఆమ్జెన్ సంస్థ ప్రతినిధులకు ఆమె విషెస్ తెలియజేశారు.




## అంబేద్కర్ విగ్రహం ముందు నిరసనతెలిపిన ప్రైవేట్ కళాశాలల అధ్యాపకులు.

కామారెడ్డి జిల్లా కలెక్టర్ స్పందించాలి...తుది జాబితాలో ఉన్న వారి ఓట్లను యధావిధిగా ఉంచాలని నిరసన..

తెలంగాణ లెక్చరర్ల ఫోరం అధ్యక్షుడు డాక్టర్ బాలు..

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి కరుణాకర్ కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు కళాశాలలు పాఠశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు ఉపాధ్యాయుల టీచర్ ఎమ్మెల్సీ ఓట్లను తప్పుడు ఫిర్యాదుతో తొలగించడం జరిగిందని తుది జాబితాలో ఉన్న ఓట్లను ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కేవలం తప్పుడు ఫిర్యాదు ఆధారంగా తొలగించడం సరికాదని తుది జాబితాలో ఉన్న వారందరినీ ఓటు వేయడానికి అనుమతించాలని ఈ విషయమై కామారెడ్డి జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించాలని తెలంగాణ లెక్చరర్ల ఫోరం జిల్లా అధ్యక్షులు డాక్టర్ బాలు అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ మహేందర్ రెడ్డి పేరుతో తప్పుడు ఫిర్యాదు చేయడం జరిగిందని కొందరు ఎమ్మార్వోలు అవగాహన లోపంతో ప్రైవేటు అధ్యాపకులు ఉపాధ్యాయుల ఓట్లను తొలగించారని,అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేసి తుది జాబితాలో ఓట్లు వచ్చిన తర్వాత ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు, తప్పుడు ఫిర్యాదు చేసిన వారి పైన చర్యలు తీసుకోవాలని ప్రైవేటు ఉపాధ్యాయులు అధ్యాపకులు తమకు అనుకూలంగా ఓటు వేయరని దురుద్దేశంతో ఒక ఉపాధ్యాయ సంఘం వారు ఈ పనిని చేయడం వారి యొక్క అవివేకానికి నిదర్శనం అని అన్నారు,ప్రజాస్వామ్యంలో ఉన్నత విద్యావంతుల ఓట్లను తొలగించడం చాలా బాధాకరమని దీనిపైన జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని అర్హులైన వారందరి ఓట్లను యధాతధంగా ఉంచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకుల సంఘం పట్టణ అధ్యక్షుడు నరేందర్ గౌడ్,బీమా గౌడ్,రవి,శ్రీధర్ లు పాల్గొనడం జరిగింది.



## డిప్యూటీ సీఎం పి ఏ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



గుండెపోటుతో మరణించిన తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు భౌతిక కాయాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులు అర్పించిన మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరమయ్య మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటీ రామారావు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పోచపల్లి సురేష్ మండల యువజన ఉపాధ్యక్షులు సాలిక సురేష్ గొల్లమందల శ్రీను సంపసాల రామకృష్ణ పుట్ట పుల్లారావు తలుపుల వెంకటేశ్వర్లు మైలవరపు చక్రి ప్రతాలపు గోపి బుల్లెద్దు రాజేంద్ర నివాళులు అర్పించారు.

# ఏఐ సిటీలో పెట్టుబడులు పెట్టండి...

క్వీన్స్ లాండ్ ప్రభుత్వ ప్రతినిధులను కోరిన ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేయబోతున్న 'ఏఐ సిటీ'లో పెట్టుబడులు పెట్టాలని ఆస్ట్రేలియా - క్వీన్స్ లాండ్ ప్రభుత్వ ప్రతినిధులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. క్వీన్స్ లాండ్ రాష్ట్ర ఫైనాన్స్, ట్రేడ్, ఎంప్లాయ్ మెంట్ అండ్ ట్రైనింగ్ మంత్రి 'రాసిన్ బేట్స్' ఆధ్వర్యంలోని బృందం సోమవారం బంజారాహిల్స్ లోని మంత్రుల నివాస సముదాయంలో మంత్రి శ్రీధర్ బాబును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 'తెలంగాణ-క్వీన్స్‌లాండ్' మధ్య ప్రాధాన్య రంగాల్లో సంబంధాలను మెరుగు పర్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించినట్లు ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. త్వరలో రాష్ట్రంలో ఏర్పాటు చేయబోయే లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీ గురించి ప్రత్యేకంగా వివరించామన్నారు. జీవ విజ్ఞానం, ఔషధ తయారీ రంగంలో అగ్రగామిగా ఉన్న తెలంగాణతో కలిసి పని చేసేందుకు ప్రతినిధుల బృందం ఆసక్తి వ్యక్తం చేసిందన్నారు. రాష్ట్రంలో ఏర్పాటు చేయబోయే క్రీడా విశ్వ విద్యాలయానికి సహకరించాలని కోరగా అంగీకరించారన్నారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటును ప్రత్యేకంగా అభినందించారని, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా రూపొందించిన కోర్సులపై బృంద సభ్యులు ఆసక్తి వ్యక్తం చేశారన్నారు. రాబోయే రోజుల్లో తాము కూడా భాగస్వామ్యం అవుతామని చెప్పారన్నారు. అంతర్జాతీయ స్థాయిలో విద్య, ఆర్అండ్ డీ, వ్యవసాయం తదితర అంశాల్లో కలిసి పని చేయాలని నిర్ణయించుకున్నామన్నారు. కార్యక్రమంలో క్వీన్స్ లాండ్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్ మెంట్ సీఈవో జస్టిన్ మెక్ గవాన్, ఆస్ట్రేలియన్ కాన్సుల్ జనరల్ (బెంగళూర్) హిల్లరీ మెక్ గెచీ, ఆస్ట్రేలియన్ కాన్సుల్ జనరల్ (బెంగళూర్) కన్సల్ ఆండ్రయా కాలిస్టర్, పాలసీ రీసెర్చ్ అసోసియేట్ కృతికా సుబ్రహ్మణ్యన్, ట్రేడ్ కమిషనర్ అభినవ్ భాట్ల,మనీష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న కొండూరు బిఆర్ఎస్ పార్టీ నూతన కార్యవర్గం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామంలో భారత రాష్ట్ర సమితి విస్తృత సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ అధ్యక్షతన నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగింది అధ్యక్షునిగా చీమకంఢ్ల కృష్ణ ప్రధాన కార్యదర్శిగా తిగుళ్ల బాలకృష్ణ ఉపాధ్యక్షులుగా చింతపల్లి వెంకటరెడ్డి మేకల శ్రీశైలం దోర్నాల నరేష్ కోశాధికారి బక్క స్వామి సహాయ కార్యదర్శి చెక్క యాదయ్య గడగొట్టి చంద్రయ్య ఆర్గనైజర్ సెక్రెటరీ గర్సే సాయికుమార్ కార్యవర్గ సభ్యులు చెక్క ఎల్లయ్య గర్సే వెంకటేష్ నానంచర్ల శ్రీనివాస్ పగిలి లచ్చిరెడ్డి మాజీ అధ్యక్షులు గర్సే జంగయ్య వార్డు సభ్యులు దోర్నాల సత్తిబాబు భోగి నరసింహ బండ శ్రీకాంత్ బండ్ల మధు సమావేశంలో పాల్గొన్నారు

## శ్రీ ఆదిమహా విష్ణు దేవాలయం లో ఏకాదశి ప్రత్యేక పూజలు

**ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్**

చౌటుప్పల్ మండలం దేవలమ్మనాగవరం శ్రీ ఆదిమహావిష్ణు దేవస్థానం లో సోమవారం నాడు ఏకాదశి సందర్భంగా స్వామివారికి అభిషేకము మరియు సుదర్శన నారసింహ హెూమము ప్రత్యేక పూజలు వేదంపండితులచే నిర్వహించడం జరిగింది.అదేవిదంగా దేవాలయానికి వచ్చిన రాజగోపురం నిర్మాణ దాత బొక్క భీమ్ రెడ్డి దంపతులను దేవాలయం కమిటీ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి మరియు కమిటీ వారు సాధరంగా ఆహ్వానం పలికారు.చండూరు మండలం లకినేని గూడెం గ్రామ శ్రీ సీతారామ భజన మండలి వారికి స్వాగతం పలికి వారిని శాలువాలతో సత్కరించిన బొక్క భీమ్ రెడ్డి దంపతులు. భజన మండలి వారు భజన పాటలు,ఆటలతో భక్తులను ఆకట్టుకున్నారు.దేవాలయ కమిటీ సభ్యులు దేవాలయ అభివృద్ధికి సహకరించిన దాతలు,గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి గట్టు సుధాకర్ సుర్కంటి మోహన్ రెడ్డి వరకాంతం రంగారెడ్డి సురుగు శ్రీనివాస్.బొమ్మ మైసయ్య పన్నాల రాజురెడ్డి రసాల జంగయ్య సురుకంటి రవీందర్ రెడ్డి పినింటి మహిపాల్ రెడ్డి గూడూరు నర్సిరెడ్డి హరి పంతులు దేవాలయ సిబ్బంది బొమ్మ రాములు కుంటి యాదయ్య మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.





# నేలపట్ల పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం నేలపట్ల ప్రజా పరిషత్ పాఠశాల యందు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరిగింది. పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులై చక్కటి బోధన ఆటపాటలు క్రమశిక్షణతో నిర్వహించడం జరిగింది. పాఠశాల విద్యార్థులు అధికారులై పాఠశాల పర్యవేక్షణ మధ్యాహ్న భోజనం టాయిలెట్లు మరియు త్రాగునీరు ఇతర అవసరాల గురించి పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గా ఎం లాస్య జిల్లా కలెక్టర్ సిహెచ్ మల్లికార్జున్ డీఈవో కే దీపాలి ఎంఈఓ ఎం జ్ఞానత ఎండిఓ అభిరామ్ చైర్మన్ గా పి సాత్విక పాత్రలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా స్వపరిపాలన దినోత్సవం గురించి మాట్లాడిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి వెంకటరెడ్డి చైర్మన్ వై సుమలత పాఠశాల ఉపాధ్యాయులు వి సుజాత పి శ్రీవాణి పాల్గొన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొని చిన్నారుల అలంకరణ మరియు బోధన విధానాన్ని పరిశీలించి అభినందించారు.



## చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

గండీడ్ ఫిబ్రవరి 24 ప్రజా గొంతుక న్యూస్

గండీడ్ మండలం చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం ప్రార్థన సమయం నుండి మధ్యాహ్నం వరకు విద్యార్థి టీచర్స్ చక్కగా పాఠాలు బోధించారు.మండల విద్యాధికారిగా గడ్డమీది కీర్తి, హెడ్ మాస్టర్ గా సానేమ్ వైష్ణవి, దొబ్బలి కీర్తి, కట్టెల అక్షయ, గడ్డమీది చందన, చిట్యాల కావ్య శ్రీ,ఉపాధ్యాయులు గా విధులు నిర్వర్తించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణదేవి, ఉపాధ్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, బి.మల్లేష్,కె. వెంకటయ్య, కె.సికిందర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అశాస్త్రీయంగా వర్గీకరణ జరిపితే సహించేది లేదు.తోటమల్ల రమణ మూర్తి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం,రాష్ట్రంలో ఉన్న దళితులందరూ ఐక్యతగా ఉండి రిజర్వేషన్ల పెంపు కోసం కృషి చేయాలని జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి పిలుపునిచ్చారు.సోమవారం కొత్తగూడెంలో నియోజకవర్గ అధ్యక్షులు గుడివాడ రాము అధ్యక్షతన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని ఆరోపించారు.ఆశాస్త్రీయంగా ఎస్సీ వర్గీకరణ జరిపితే సహించేది లేదని హెచ్చరించారు.ఎస్సీలకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను ఎత్తివేసే కుట్ర జరుగుతుందని, దళిత సమాజం ఈ కుట్రను గుర్తించాలని కోరారు.కుల వివక్ష నుండి దళితులకు స్వాతంత్రం కల్పించేందుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో పోరాటాలు చేశారు.కొన్ని పార్టీలు, సంఘాలు మాల,మాదిగల మధ్య విభేదాలు సృష్టించి రిజర్వేషన్లను ఎత్తి వేయించేలా చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు. మాల,మాదిగలు ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధన కోసం పోరాడాలని సూచించారు.ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పై అత్యుత్సాహం మానుకొని పంజాబ్, తమిళనాడు రాష్ట్రాల తరహా ఎస్సీల రిజర్వేషన్ ను 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు.రిజర్వేషన్ శాతాన్ని పెంచుకోవడానికి ఎస్సీలలోనే అన్ని కులాలు ఐక్యంగా ఉండి పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్,నాయకులు జెట్టి మోహన్,జెంజర్ల కృష్ణమూర్తి(జె.కె),దాసరి అశోక్,కేడం రాము,సృజన్,పురుషోత్తం,రాధారాపు రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులను దుర్భాషలాడిన అమరవాది లక్ష్మీనారాయణపై కేసు నమోదు చేయాలి

సూర్యాపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన ఆర్యవైశ్య ప్రముఖులు

ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 24) సూర్యాపేట:



ఆర్యవైశ్యుడై ఉండి బాధ్యతాయుతమైన పదవిలో కొనసాగుతూ ఆర్యవైశ్య రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో కొంతమంది ఆర్యవైశ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్యవైశ్యులను దుర్భాషలాడిన ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణపై కేసు నమోదు చేయాలని జిల్లా ఆర్యవైశ్య యువజన మహాసభ మాజీ అధ్యక్షులు మీలా వంశీ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య ప్రముఖులు సూర్యాపేట పోలీస్ స్టేషన్ లో పట్టణ ఇన్స్పెక్టర్ వీర రాఘవులుకు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త ఇమ్మడి సోమ నరసయ్య మాట్లాడుతూ ఫిబ్రవరి 13న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ ఆర్యవైశ్యులు ముసలివారు, వెదవలు సోషల్ మీడియాలో మాట్లాడుతున్నారు అని సంభోదించడం సరికాదన్నారు. ఆర్యవైశ్యుడై ఉండి ఆర్యవైశ్యులను కించపరచడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. 11 ఏళ్లు ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్ష పదవిలో ఉన్న అమరవాది లక్ష్మీనారాయణ ఆర్యవైశ్యుల అభివృద్ధికి ఏం చేశారో చెప్పాలన్నారు. ఆర్యవైశ్యులకు సమస్యలు వస్తే రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న ఆయన స్పందించకపోతే ఎవరి దగ్గరకు వెళ్లాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 11 ఏళ్లు అధ్యక్షుడిగా ఉండి తనకు తెలిసిన వారు బంధువులకు ఓట్లు నమోదు చేయించి వారి ఓట్లతోనే గెలవడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. రాష్ట్రంలో 30 లక్షల మంది ఆర్యవైశ్యులు ఉంటే 1000 మంది ఓటర్లు ఉండడం ఏమిటని ఆ ఓట్లతో గెలిచే గెలుపు గెలుపేనా అన్నారు. సూర్యాపేట మున్సిపల్ స్థానం జనరల్ కాగా మన ఆర్యవైశ్యుడికి చైర్మన్ పదవి ఇస్తామని ఇవ్వకుంటే ప్రశ్నించిన దాఖలాలు లేవన్నారు. 11 సంవత్సరాలుగా మీ అధ్యక్ష పాలనలో ఆర్యవైశ్యులంతా వెనుకబడ్డారని విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని రిజర్వేషన్లు లేవని ఉన్న దగ్గర అన్యాయం జరుగుతుందని విలువ లేకుండా పోయిందన్నారు. ఆర్యవైశ్యులను గ్రూపులుగా విభజించి సిట్టింగులు వేయించి గెలవాలనుకోవడం దుర్మార్గమని ఇప్పటికైనా ప్రతి ఆర్యవైశ్యుడికి ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్యబద్ధంగా సక్రమంగా బరిలో నిలిచి గెలవాలన్నారు. ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు మీలా వంశీ మాట్లాడుతూ ఇప్పటికీ 11 సార్లు అధ్యక్ష పదవిలో అమరవాది లక్ష్మీనారాయణ ఉన్నారని ఆయన వల్ల ఆర్యవైశ్యులకు ఒరిగింది ఏమీ లేదన్నారు. పైగా ఈసారి ఎన్నికల ప్రచారంలో ఆర్యవైశ్యులను దుర్భాషలాడడం దారుణమని ఆయనపై వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్యవైశ్యుల అభివృద్ధికి 11 సంవత్సరాలుగా ఆయన ఏం చేశారో చెప్పకుండా తోటి ఆర్యవైశ్యులను దుర్భాషలాడడం ఎంతవరకు సమంజసం అన్నారు. రాష్ట్రంలోని జిల్లాల్లో ఆర్యవైశ్యులు ఎదుర్కొంటున్న సమస్యలపై లక్ష్మీనారాయణకు పట్టింపు లేదని సమస్యల పరిష్కారం కు ఒక ప్రణాళిక తయారు చేసింది లేదన్నారు. అమరవాది లక్ష్మి నారాయణ వ్యాఖ్యలను ఆర్యవైశ్యులమంతా ముక్తకంఠంతో ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు గుండా శ్రీధర్, చింత వెంకన్న, యామ సంతోష్, మహంకాళి శివ, తల్లాడ కృష్ణమూర్తి, మాద్గుల శంకర్, కొత్త వెంకటేశ్వర్లు, కర్నాటి వంశీ, కొత్త వెంకన్న, వంగవీటి రమేష్, దేవరశెట్టి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



## మల్లన్న గుడి వద్ద బోర్ వేయించిన పబ్బ మహేష్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఫిబ్రవరి 24:

మెదక్ జిల్లా.శివంపేట మండలం,పాంబండ గ్రామంలో యాదవుల సంఘం కోరిక మేరకు మల్లన్న గుడి దగ్గర, ప్రముఖ సంఘ సేవకులు, తాజా మాజీ జెడ్పిటిసి, పబ్బ మహేష్ గుప్తా, వారి సొంత నిధుల నుండి,నూతన బోరు మోటర్ ను, నర్సాపూర్ నియోజకవర్గ శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా మల్లన్న గుడి ఆవరణలో బోరు మోటర్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ చంద్ర గౌడ్ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ మండల పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్,జిల్లా మాజీ కో ఆప్షన్ నెంబర్ ఎండి మన్సూర్, మాజీ సర్పంచ్ రాజశేఖర్ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ భూమయ్య,పెద్ద గొట్టిముక్ల మాజీ సర్పంచ్ శ్రీశైలం యాదవ్, భీమ్లా తాండ మాజీ సర్పంచ్ చేన్న నాయక్, డీలర్ రాజశేఖర్ గౌడ్,తూప్రాన్ నాగరాజు గుమ్మల భాస్కర్ పెద్ద గొల్ల మల్లేష్ అక్కమొల్ల మల్లేష్ అక్కమొల్ల మైసయ్య,రైతు సంఘం అధ్యక్షుడు, మరియు యాదవ్ సంగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న దాతలు



బ్రిడ్జి అన్నారం విద్యార్థులకు తీరిన మంచి నీటి కష్టాలు

ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 24) సూర్యాపేట

జిల్లా పెన్ పహాడ్ మండల పరిధిలోని బ్రిడ్జి అన్నారం గ్రామం లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత ఏడాది నుంచి బోరు పనిచేయక నీటి కోసం విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మంచినీటి కోసం విద్యార్థులు పాఠశాలలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పాఠశాల ఉపాధ్యాయురాలు జె, రాధ మేడమ్ సూర్యాపేటకు చెందిన మన అమ్మ ఆసుపత్రి ఆర్థోపెడిక్ ప్రముఖ వైద్యులు డాక్టర్ సుధీర్ కుమార్ దృష్టి కి తీసుకరాగా , సోమా సందీప్ , బంగారు సుధాకర్ , దాచేపల్లి అంజయ్య ల సహకారం తో 35 వేల రూపాయలతో బోరు ని మరమ్మతులు చేయించి నల్లా కనెక్షన్ ఇప్పించి దాతృత్వాన్ని చాటుకున్నారు.ఉపాధ్యాయులు ప్రదీప్, సునీత, షబానా, విద్యార్థులు,గ్రామ ప్రజలు సహాయ సహకారాలు అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## పిల్లలమర్రి శివాలయ అభివృద్ధికి చల్లా లక్ష్మికాంత్,శృతి దంపతుల రూ. 40 వేలు వితరణ

మహాదేవ నామేశ్వరాలయంలో పూర్తయిన రెయిలింగ్ పనులు

ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 24) సూర్యాపేట:

పిల్లలమర్రి చారిత్రక దేవాలయాల అభివృద్ధికి సహకరించడం అభినందనీయమని దేవాలయ కమిటీ చైర్మన్ గవ్వ వెంకటకృష్ణారెడ్డి అన్నారు. సూర్యాపేట ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్ పిల్లల మర్రి మహాదేవ నామేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో మారేడు చెట్టు చుట్టూ రూ 40 వేల వ్యయంతో రెయిలింగ్ పనులు చేయించారు. సోమవారం పూర్తయిన పనులను చల్లా లక్ష్మీకాంత్, శృతి దంపతులు పరిశీలించి త్రికూటాలయంలో శివయ్యకు పంచామృతాలతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటి చైర్మెన్ గవ్వ వెంకటకృష్ణారెడ్డి వారిని సన్మానించారు



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

వలిగొండ ఫిబ్రవరి 24 ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామానికి చెందిన శతాధిక వృద్ధుడు వేముల నర్సయ్య (115) ఆదివారం రోజున మృతి చెందడం జరిగింది. నిరుపేద కుటుంబం అయిన వారికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నక్కల మాధవరెడ్డి 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పల్సం భాస్కర్, ఉపాధ్యక్షులు వాకిటి సంజీవరెడ్డి, బుగ్గ మనోజ్ కుమార్, పల్లెర్ల యాదయ్య, కొమ్మిడి వెంకట్ రెడ్డి, బుగ్గ శ్రీను, బుగ్గ మల్లయ్య (తేరాల)బుగ్గ కృష్ణ, పల్లెర్ల స్వామి, బుగ్గ నాగరాజు, బుగ్గ మల్లయ్య, బుగ్గ నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.



# పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ కు సిపిఎం సంపూర్ణ మద్దతు







అబద్దాల బీజేపీని ఓడించండి అనుభవజ్ఞుడు,విద్యావేత్త ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించండి
సిపిఎం కామారెడ్డి జిల్లా కమిటీ పిలుపు ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి కరుణాకర్

కామారెడ్డి స్థానిక పాత్రికేయుల భవన్ లో సిపిఎం ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్,అదిలాబాద్,మెదక్, ప్రస్తుత 4 జిల్లాల సంబంధించిన ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లి సిపిఎం జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్ మాట్లాడుతూఉమ్మడి నాలుగు జిల్లాలలో నలుగురు బిజెపి ఎంపీలు ఉండి కేంద్ర బడ్జెట్లో నిధులు తీసుకురావడంలో వైఫల్యం చెందారని, తెలంగాణ విభజన హామీలను ఏ ఒక్కటి బిజెపి నెరవేర్చలేదని, కరీంనగర్ జిల్లాకు బండి సంజయ్ కేంద్ర సహాయ మంత్రిగా ఉండి కూడా సైనిక్ పాఠశాల గాని, కొత్తగా నవోదయ పాఠశాలలు గాని తీసుకు రాలేదని, నిజామాబాదుకు పసుపు బోర్డు ప్రకటించినప్పటికీ కేంద్ర బడ్జెట్లో ఒక్కరూపాయి నిధులు కూడా కేటాయించలేదని, కాజీపేట రైల్వే కోచ్, గిరిజన యూనివర్సిటీ విభజన హామీలలో ఉన్నప్పటికీ ఏ ఒక్క అభివృద్ధి పని సాధించకుండా, బిజెపి కేవలం కులాల, మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తుందని విమర్శించారు బీజేపీ కేంద్రంలో అధికారన్ని అడ్డుపెట్టుకొని రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తుందని అన్నారు. వ్యాపారవేత్త, అనుభవ రహితుడు అంజిరెడ్డికి టికెట్ ఇచ్చి వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరింప చేసుకోవాలని చూస్తున్నారని, ప్రజలు గమనించి బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. సిపిఎం రాజకీయ విధానం మేరకు బిజెపిని ఓడించగలిగే శక్తి, విద్య, సామాజిక సేవ అనుభవం ఉన్న వ్యక్తి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి నే అని 13 జిల్లాల కార్యదర్శిల అభిప్రాయం ,సూచన మేరకు కాంగ్రెస్ అభ్యర్థి అయిన వూట్కూరి నరేందర్ రెడ్డి కి సిపిఎం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూన్నమని నరేందర్ రెడ్డి గెలుపుకు కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని, మేధావులను, గ్రాడ్యుయేట్లను, కలిసి విస్తృత ప్రచారం చేసి నరేందర్ రెడ్డిని గెలిపించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం కామారెడ్డి జిల్ల నాయకులు వెంకట్ గౌడ్ కొత్త నరసింహులు ముదా%శీ% అరుణ్ పాల్గొన్నారు.



## బిల్లా వంశీ కుటుంబానికి ఆల్ఫోన్సా పాఠశాల పూర్వ విద్యార్థుల సహాయం

ప్రజా గొంతుక న్యూస్ రామకృష్ణాపూర్

బిల్లా వంశీ, సెప్టెంబర్ 15, 2024న విద్యుత్ షాక్ కారణంగా దురదృష్టవశాత్తు మరణించడంతో, ఆల్ఫోన్సా పాఠశాల 2002 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆయన కుటుంబానికి సహాయం చేయడానికి ముందుకు వచ్చారు.వంశీ అకాల మరణంతో చలించిపోయిన ఆయన సహపాఠులు, నిధుల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టి, వంశీ పిల్లల భవిష్యత్తు కోసం రూ.7 లక్షలు సేకరించారు. ఈ మొత్తం పోస్టాఫీసులో నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ ఎన్ఎస్సి పథకంలో డిపాజిట్ చేయబడింది, ఇది భవిష్యత్తులో ఆయన కుటుంబానికి ఆర్థిక స్థిరత్వాన్ని అందించనుంది.ఈ కార్యక్రమం ఆల్ఫోన్సా పాఠశాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

## నారి న్యాయ సదస్సులో మాజీ కౌన్సిలర్ వేములకొండ పద్మకు సన్మానం

ప్రజా గొంతుక న్యూస్,(ఫిబ్రవరి 24) సూర్యాపేట:

తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర నారి న్యాయ సదస్సు కార్యక్రమంలోమన రాష్ట్రంలో లక్ష సభ్యత్వాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం గాంధీభవన్లో నిర్వహించిన అభినందన సభలో సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన మాజీ కౌన్సిలర్ వేములకొండ పద్మను కాంగ్రెస్ పార్టీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కలంబ, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగలి సునీతరావులు ఘనంగా సన్మానించారు. సభ్యత్వాల నమోదులో భాగంగా సూర్యాపేట జిల్లాను తెలంగాన రాష్ట్రంలో అగ్రభాగాన నిలుపడం పట్ల అభినందించారు. ఈ సందర్భంగా వేములకొండ పద్మ మాట్లాడుతూ సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఎఐసీసీ సభ్యులు సర్వోత్తంరెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ ల సహకారంతో తాను సూర్యాపేట జిల్లాలో అత్యధిక సభ్యత్వాలు నమోదు చేయడం జరిగిందన్నారు. మహిళా కాంగ్రెస్ కమిటీని మరింత బలోపేతం చేయడానికి తనవంతు కృషి చేస్తానన్నారు. తన కృషిని గుర్తించి సన్మానించి అభినందించిన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కు కృతజ్ఞతలు తెలిపారు.




## పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్టు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) నల్లగొండ జిల్లా బ్యూరో: షేక్ షాకీర్:ఫిబ్రవరి:24



నల్లగొండ జిల్లా బ్యూరో: ఫిబ్రవరి: 24 హైదరాబాద్ మెహిదీపట్నం టోలిచౌకి ఏరియా పరిధిలో ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ న షేక్ షాకీర్ యొక్క అన్న షరీఫ్ ,పర్వీన్ యొక్కకుమార్తె,కుమారుడు, సమ్రీన్ – సల్మాన్ యొక్క పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న జర్నలిస్టు షేక్ షాకీర్ మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

ప్రతి ఉద్యోగికి జీవితంలో పదవి విరమణ తప్పనిసరి ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన సరస్వతి పుత్రుడు పాండురంగయ్య మండల విద్యాధికారి హబీబ్ అహ్మద్
కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం ఇప్పాయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పది నెలల పాటు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పాండురంగయ్య వీధులు నిర్వహించి నేడు ఉద్యోగ పదవి విరమణ పొంది అందరి మన్ననలు పొందడం గర్వంగా ఉందని మండల విద్యాధికారి హబీబ్ అమ్మద్ కొనియాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పరమ పవిత్రమైనదని తెలుపుతూ జిల్లాలో ప్రతి పాఠశాలకు ఆదర్శంగా పాండురంగయ్య నిలవడం గొప్ప విషయమని అన్నారు.పాఠశాల అభివృద్ధి కొరకై విద్యార్థుల పట్ల శ్రద్ధ తీసుకొని గ్రామంలోని గ్రామ పెద్దల సహకారంతో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పాఠశాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ వారి యొక్క సేవలను తలపిస్తూ వచ్చారని తెలిపారు. ముఖ్యంగా ప్రతి ఉద్యోగి తన జీవితంలో ఉద్యోగ విరమణ పొందడము తప్పనిసరని తెలిపారు.పాండు రంగయ్యను చూసి ప్రతి పాఠశాల ఉపాధ్యాయులు పాటించాల్సిన విషయాలు చాలా ఉన్నాయని సూచించారు.వాస్తవానికి పాండురంగయ్య విద్యారంగంలో నిజమైన సరస్వాతి పుత్రుడిగా వెలుగొందాడని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల విద్యా అధికారులు, జిల్లా పిటిఆర్టి అధ్యక్షులు, కార్యదర్శులు,మండల సంఘాల అధ్యక్షులు,కార్యదర్శులు,వివిధ పాఠశాల నుండి వచ్చిన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు,పాఠశాల అధ్యాపక బృందం,పదవి విరమణ గ్రహీత కుటుంబ సభ్యులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.




## బిఆర్ఎస్ పార్టీకి అందిస్తున్న సేవలు అభినందనీయం

మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన 12వ వార్డు మాజీ కౌన్సిలర్ తాడూరి శిరీష పరమేష్ బీఆర్ఎస్ పార్టీకి అందిస్తున్న సేవలు అభినందనీయమని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు.సోమవారం తంగడపల్లి రోడ్డులో ఉన్న పీవీ ఫంక్షన్ హాలులో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ 11 నెలల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని అన్నారు.రాబోయే మున్సిపల్,సంస్థ గత ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు విజయం సాధిస్తారని భీమా వ్యక్తం చేశారు.బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించిన నుండి తాడూరి పరమేష్ పార్టీలో ఉంటూ ప్రజలకు నిత్యం సేవలందించినటువంటి పరమేష్ ను ప్రత్యేకంగా అభినందించారు.కష్టపడి పని చేసే వారిని పార్టీ తప్పక గుర్తిస్తున్న అన్నారు.ఈ సందర్భంగా చౌటుప్పల మున్సిపాలిటీ కేంద్రంలో గల 12 వ వార్డు కౌన్సిలర్గా గెలుపొంది ప్రజలకు నిత్యం సేవలందించి పదవి కాలం పూర్తయినా కూడా నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలకు పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తున్న మాజీ కౌన్సిలర్ తాడూరి శిరీష పరమేష్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మాజీ జడ్పిటిసి పెద్దంటి బుచ్చిరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు నిరంజన్ గౌడ్ యువజన విభాగం అధ్యక్షుడు తొర్పునూరి నరసింహ తంగడపల్లి మాజీ సర్పంచ్ ఎం దయాకర్ చారి చిన్నం బాలరాజు జి వెంకటేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

సికింద్రాబాద్ లో జరిగిన ఎమ్మార్పిఎస్ రాష్ట్ర సదస్సుకు చౌటుప్పల్ మండలం నుండి తరలివెళ్లిన ఎమ్మార్పిఎస్ నాయకులు.యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి చౌటుప్పల్ మండల ఎమ్మార్పిఎస్ అధ్యక్షులు బొడ్డు శ్రవణ్,మండల ఉపాధ్యక్షులు చీమకండ్ల శ్రీనివాస్ చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు ఎర్ర శంకర్ మాదిగ పాల్గొన్నారు.



# కేఆర్ఎంబి చర్యలతో తెలంగాణ ప్రాంత ప్రజలకు తీవ్ర అన్యాయం

మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి
ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



చౌటుప్పల్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర పాలకులు అక్రమంగా తెలంగాణకు రావలసిన నీటిని ఇవ్వకుండా తరలించకపోతున్న కూడా స్పందించకపోవడం తెలంగాణ ప్రజలను అవమానించడమే.కృష్ణా రివర్ బోర్డు మేనేజ్మెంట్ నీటి పంపకంలో కచ్చితంగా తెలంగాణ ప్రాంత ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తుందనీ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు.కేఆర్ఎంబి మేనేజ్మెంట్ తో ఎన్నిసార్లు చెప్పినా కూడా నిమ్మకు నీరు ఎత్తనట్లుగా వ్యవహరించడం దుర్మార్గమని అన్నారు.తెలంగాణ ప్రాంత ప్రజలకు ఇంత అన్యాయం జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ కనీసం స్పందించకుండా ప్రజల పక్షాన పోరాడకుండా ప్రేక్షక పాత్ర వహించడం తెలంగాణ ప్రజలను అవమానించడమే.మునుగోడు ప్రాంతానికి సంబంధించిన సాగునీరు త్రాగునీరు కూడా కృష్ణా నీటి ద్వారానే అందించే అవసరం ఉన్నందువల్ల స్థానిక కాంగ్రెస్ నేతలు ఉమ్మడి జిల్లా మంత్రులు ఎమ్మెల్యేలు కనీసం ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురాకుండా ప్రజలను మోసం చేసే విధంగా ప్రయత్నం చేస్తా ఉన్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేసి కెఆర్ఎమ్బి నీటి పంపకంపై కేంద్ర ప్రభుత్వంతో పోరాడి తెలంగాణకు న్యాయం చేసే విధంగా ప్రయత్నం చేయాలని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, పెద్దింటి బుచ్చిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్, యువజన విభాగం అధ్యక్షులు తొర్పునూరి నరసింహ, తంగడిపల్లి మాజీ సర్పంచ్ ఎం దయాకర్ చారి, చిన్నం బాలరాజు, గుండెమోని వెంకటేష్, ఉడుగు మల్లేష్ మాజీ కౌన్సిలర్ తాడూరి శిరీష పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి అందిస్తున్న సేవలు అభినందనీయం

మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన 12వ వార్డు మాజీ కౌన్సిలర్ తాడూరి శిరీష పరమేష్ బీఆర్ఎస్ పార్టీకి అందిస్తున్న సేవలు అభినందనీయమని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు.సోమవారం తంగడపల్లి రోడ్డులో ఉన్న పీవీ ఫంక్షన్ హాలులో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ 11 నెలల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని అన్నారు.రాబోయే మున్సిపల్,సంస్థ గత ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు విజయం సాధిస్తారని భీమా వ్యక్తం చేశారు.బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించిన నుండి తాడూరి పరమేష్ పార్టీలో ఉంటూ ప్రజలకు నిత్యం సేవలందించినటువంటి పరమేష్ ను ప్రత్యేకంగా అభినందించారు.కష్టపడి పని చేసే వారిని పార్టీ తప్పక గుర్తిస్తున్న అన్నారు.ఈ సందర్భంగా చౌటుప్పల మున్సిపాలిటీ కేంద్రంలో గల 12 వ వార్డు కౌన్సిలర్గా గెలుపొంది ప్రజలకు నిత్యం సేవలందించి పదవి కాలం పూర్తయినా కూడా నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలకు పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తున్న మాజీ కౌన్సిలర్ తాడూరి శిరీష పరమేష్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మాజీ జడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు నిరంజన్ గౌడ్ యువజన విభాగం అధ్యక్షుడు తొర్పునూరి నరసింహ తంగడపల్లి మాజీ సర్పంచ్ ఎం దయాకర్ చారి చిన్నం బాలరాజు జి వెంకటేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కలశ స్తాపనతో ప్రారంభమైన మహా శివరాత్రిఉత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో వేంచేసి ఉన్న శ్రీ సత్య సాంబశివ స్వామి వారి మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు సోమవారం కలశ స్థాపనతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ శ్రీ సత్య సాంబశివ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక మండపంపై గణపతి పూజ పుణ్యాహవాచనం, కంకణ ధారణ, దీక్ష వస్త్రధారణ, రుద్ర హెూమం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన కార్యదర్శి బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్ మాట్లాడుతూ ఈనెల 26 మహాశివరాత్రి సందర్భంగా 24 గంటలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా తెల్లవారుజామున 6 గంటల నుండి 12 గంటల వరకు భక్తులే స్వయంగా స్వామివారి గర్భగుడిలోకి ప్రవేశించి మీ స్వహస్తాలతో అభిషేకం చేసుకోవచ్చన్నారు. మారేడు దళాలతో పూజ, శివలింగాకృతిలో దీపోత్సవం ఎదుర్కోలు మహెూత్సవం, శివ కళ్యాణం నిర్వహిస్తున్నట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహానికి పాత్రులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు బెలిదేఅశోక్, యామా వెంకటేశ్వర్లు, యామ విజయలక్ష్మి, జగదీశ్వరి, బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వీడ్కోల వేడుక

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




బోనకల్ ,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు వేడుక ను నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నళినిశ్రీ మాట్లాడుతూ విద్యార్థులు రానున్న ఇంటర్ పరీక్షలకు సన్నద్ధం కావాలని. మంచి ఫలితాలు సాధించి కళాశాలకు మంచిపేరు తేవాలని, క్రమశిక్షణ తో మెలగాలని సూచించారు. అదేవిధంగా అధ్యాపక, అధ్యాపకేతర సభ్యులందరూ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా.చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన శ్రీ ఏడునూతుల రామకోటేశ్వరరావు, శ్రీమతి సరోజిని దంపతులు బోనకల్ కళాశాలలో వివిధ గ్రూపుల లో చదువుతూ పబ్లిక్ పరీక్షల లో ప్రథమ స్థానం పొందిన విద్యార్థుల కు నగదు పురస్కారాలు అందిస్తున్నారు.ఈ సంవత్సరం ఎంపీసీ బైపిసి హెచ్ ఇ సి సీఈసీ .గ్రూపుల లో మొదటి స్థానంలో నిలిచిన నలుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయలు రెండవ స్థానంలో నిలిచిన నలుగురు విద్యార్థుల కు రెండువేల రూపాయలు,చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన విద్యార్థులలో మొదటి స్థానం లో నిలిచిన విద్యార్థికి కి ఐదువేల రూపాయల నగదు బహుమతులను అందించారు. ఆ దంపతులకు కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది తమ ధన్యవాదాలు తెలిపారు.ఈ వేడుకలో విద్యార్థులు తమ ఆటపాటలతో అందరినీ అలరించారు..

# జర్నలిస్టుల ప్రధాన డిమాండ్ లను వెంటనే పరిష్కరించాలి

టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్
ప్రజా గొంతుక ప్రతినిధి /హనుమకొండ ఫిబ్రవరి 24 :




గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ న్యూస్ ఫెడరేషన్ (టి డబ్ల్యూ జె ఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఎదురుగా నిరసన కార్యక్రమం చేపట్టి హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టి డబ్ల్యూ జిల్లా నాయకులు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలు గత ప్రభుత్వంతోపాటు ప్రస్తుత ప్రభుత్వం కూడా పరిష్కరించడం లేదని ఇప్పటికైనా మా ప్రధాన డిమాండ్స్ వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల ప్రధాన సమస్యల్లో ముఖ్యంగా ఇండ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్కారు రివ్యూ పిటిషన్ వేసి వాదనలు చేయాలని జర్నలిస్టులకు అనుకూలంగా తీర్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలని లేకపోతే కొత్త విధానం ద్వారా నైనా స్థలాలు కేటాయించాలని కోరారు. కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా అమలు చేయాలని ప్రభుత్వమే భరించాలని అన్ని ప్రభుత్వ కార్పోరేట్ ఆసుపత్రిలో అమలయ్యే విధంగా చొరవ చూపాలని కొత్త అక్రిడేషన్ కార్డులు ఇవ్వడంలో మీడియా అకాడమీ విఫలమైందని ఇప్పటికే రెండుసార్లు వాయిదా ఇప్పటికైనా వెంటనే కొత్త అక్రిడేషన్లు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల మాదిరిగా రిటైర్ అయిన జర్నలిస్టులకు పెన్షన్ పథకం అమలు చేయాలని రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఉద్యోగుల రక్షణ మాదిరిగా ప్రత్యేక చట్టం తేవాలని మహిళా జర్నలిస్టులకు పనిచేసే కార్యాలయం నుండి ఇంటి వరకు యాజమాన్యాల భద్రత వహించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీ డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టీవీ రాజు గౌడ్, పి గోపాల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఐలయ్య, డెస్క్ జర్నలిస్టుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు సిహెచ్ సోమ నరసయ్య, కే అశోక్, ఎల్ రఘుపతి, కార్యవర్గ సభ్యులు మంద రాజేష్, ఇసంపల్లి రమేష్, సుమన్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



# గుర్రంపోడులో 26 మంది టీచర్ ఎమ్మెల్సీ ఓటర్లు..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడ్...

వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి గుర్రంపోడు మండలంలో 26 మంది ఓటర్లు ఉన్నారని ఇంచార్జ్ తహశీల్దార్ మహ్మద్ ఫరీదుద్దీన్ తెలిపారు. సోమవారము మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంఓ 18 మంది పురుషులు, 8 మంది మహిళా ఓటర్లు ఉన్నారన్నారు. ఈ నెల 27న మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ స్టేషన్ 199లో ఉదయం 8 నుండి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరుగుతుందని అన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి..!

టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు మిద్దెల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎం. సైదులు..!
కలెక్టరేట్ ఎదుట నిరసన, జిల్లా కలెక్టర్ కు వినతి..! ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో





రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం తర్వాత, జిల్లా కలెక్టర్ కు జర్నలిస్టుల అత్యవసర సమస్యలను వివరించే వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లా అధ్యక్షులు మిద్దెల సత్యనారాయణ మరియు ప్రధాన కార్యదర్శి ఎం. సైదులు మాట్లాడుతూ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపు కోసం ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల కోసం కొత్త ఆరోగ్య భీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని కోరారు.జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు త్వరితగతిని అందజేయాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఇతర రాష్ట్రాల మాదిరిగా రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం అమలు చేయాలని కోరారు. ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రులలో ఆరోగ్య భీమా పథకాన్ని ఉద్యోగుల మాదిరిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు, టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు మల్లేష్, నరేష్, ఆంజనేయులు, నరసింహ రెడ్డి, భరత్, మధు, సురేష్, వెంకట్, తదితరులు పాల్గొన్నారు. జర్నలిస్టుల సమస్యలను త్వరితగతిని పరిష్కరించాలని టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా జర్నలిస్టుల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చారు.

# నూతన దంపతులను ఆశీర్వాదించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతులు

ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట ఫిబ్రవరి 24 :

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం,సూరంపేట గ్రామానికి చెందిన పింగిళి శోభారాణి, రవికుమార్ రెడ్డి కుమారుడు సతీష్ కుమార్ మరియు తేజశ్రీ వివాహ రిసెప్షన్ కు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి,వరంగల్ జిల్లా జడ్పీ మాజీ గండ్ర జ్యోతి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో శాయంపేట మండల మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం..

పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే విజయరమణ రావు
ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:





పెద్దపల్లి నియోజకవర్గంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా సోమవారం కుటుంబ సమేతంగా హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించి అనంతరం స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని కుటుంబ సమేతంగా తిలకించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ,,మల్లిఖార్జున స్వామి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలతో అభివృద్ధి చేయుటకు శాయశక్తులా కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మల్లన్న స్వామి దయతో పెద్దపల్లి ప్రాంత ప్రజలందరు సుఖశాంతులతో సంతోషంగా ఉండాలని కోరుకున్నట్టు ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్, చీకట్ల మొండయ్య,%ఎ% రెడ్డి రజనికాంత్, ఆకుల మహేందర్, నాగపూరి రావి, బోడగుంట శంకర్, చొప్పరి రాజయ్య, అంకం రమేశ్,అజ్జు, రాకేష్,కుమార స్వామి, దేవేందర్, వీరయ్య, గోపతి సాది, చింతం కుమార స్వామి, పచ్చిమాట్ల శ్రీనివాస్, నర్సింగం మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ఆలయ కమిటీ అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ములకలపల్లి ఉన్నత పాఠశాలలో ఘనంగా బాలమేళ కార్యక్రమం


ప్రజా గొంతుక ఫిబ్రవరి 24 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి




ములకలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఘనంగా బాలమేళ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ.ప్రధానోపాధ్యాయురాలు లతా,పూసగూడెం ప్రధానోపాధ్యాయులు భాను,ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు బాలమేళా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.బాలమేళా కార్యక్రమం అంగరంగ వైభవంగా విద్యార్థినీ విద్యార్థులతో వివిధ రకాల వేషధారణలతో అత్యంత అద్భుతంగా నిర్వహించారు.ముఖ్యంగా మొగరాలగుప్ప పాఠశాల నుండి పర్యావరణ ప్రకృతి భాగంగా కీసరి హర్షిత.ఒకటవ తరగతి చదువుతున్న విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వరూప భావానీ ఆధ్వర్యంలో అలంకరించిన సేవ్ నేచర్,సేవ్ ట్రీస్,అవాయిడ్ యువర్ ఎనర్జీ రీసైకిల్ రెడ్యూస్,అవాయిడ్ ప్లాస్టిక్,సేవ్ నేచర్ పరంగా సంపర్కం,పర్యావరణంలో పరంగసంపర్కం కోసం హాని వేణు కూడా రక్షించాలి అని లియోపార్డ్ వైల్డ్ అనిమల్స్ లను రక్షించాలని వేషధారణ ఎంతో ఆకర్షణీయమైన గా నిలిచింది.వేషధారణ వారీగా పరీక్ష నిర్వహించి అందులో ప్రథమ ద్వితీయ విద్యార్థులకు పాల్గొన్న ప్రతి ఒక్క విద్యార్థులకు ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్ మొదలగు వారికి బహుమతులను అందజేయడం జరిగింది.

# ఆలయ నిర్వాహకులకు ఆ దేవుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయి..!

బీసీ మహాసభ యువత అధ్యక్షుడు శ్రీధర్ వర్మ ముదిరాజ్
ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో



షాద్ నగర్ నియోజకవర్గం, కొత్తూరు మండలం, పెంజర్ల గ్రామంలో 800 సంవత్సరాల క్రితం వెలసిన ఎంతో పురాతనమైన దేవాలయంలో స్వయంభు శ్రీ అనంత పద్మనాభ స్వామిని దర్శించుకుని, భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. తెలంగాణ బీసీ మహాసభ యువత అధ్యక్షుడు శ్రీధర్ వర్మ ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా నాయకులు శివ ముదిరాజ్, శ్రీశైలం యాదవ్ మరియు ఇతరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీధర్వర్మ ముదిరాజ్ మాట్లాడుతూ, "ఈ దేవాలయాన్ని అభివృద్ధి చేస్తున్న ఆలయ నిర్వాహకులకు ఆ దేవుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయి," అని అన్నారు. ముఖ్య అతిథులు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్,ఏఐసీసీ జాతీయ కార్యదర్శి చల్ల వంశీచందర్ రెడ్డి విచ్చేసారు. సీనియర్ నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, హరినాథ్ రెడ్డి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లా బీసీ మహాసభ యువత వారిని శాలువా మరియు మెమెంటోతో సన్మానించింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కొత్తూరు మండలం అంబటి ప్రభాకర్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ సుదర్శన్ గౌడ్, ఎంపీపీ శివ శంకర్ గౌడ్, జడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి, స్థానిక పాత్రికేయులు కాజాపాషా మరియు దేవేందర్ ముదిరాజ్, బీసీ మహాసభ గౌరవ అధ్యక్షులు గూడూరు ఆంజనేయులు ముదిరాజ్, మంకాల శ్రీశైలం రాజు గౌడ్, లక్ష్మణ్, అర్జున్ మరియు ఇతరులు పాల్గొన్నారు. అంబటి ప్రభాకర్ మాట్లాడుతూ:ఈ సందర్భంగా అంబటి ప్రభాకర్ మాట్లాడుతూ, "ఆధ్యాత్మికం ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలి. సన్మార్గంలో నడవాలి. ఆ భగవంతుని ఆశీర్వాదాలు అందరికీ ఉండాలి," అని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఆధ్యాత్మిక భావనలను ప్రబలంగా వ్యక్తం చేస్తూ, సామాజిక ఐక్యతను పెంపొందించేందుకు ప్రయత్నించారు. దేవాలయ అభివృద్ధి మరియు ఆధ్యాత్మికత పట్ల ప్రజలలో చైతన్యాన్ని కలిగించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడింది.

# తెలంగాణ కీలక పదవులన్నీ ఆంధ్రోళ్లకే కట్టబెట్టిండు

మాజీ ఎమ్మెల్యే, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్




చౌటుప్పల్ లో మీడియా సమావేశం నిర్వహించిన మునుగోడుమాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం మరియు సీఎం రేవంత్ రెడ్డి మీద ఆధారపూరిత కామెంట్స్ చేశారు.తెలంగాణ పదవులన్నీ ఆంధ్రోళ్లకే కట్ట పెడుతున్నట్టు ఆయన వెల్లడించారు.1 నిమ్మగడ్డ రమేష్ కుమార్. నేటిపారుదల జనవణుల సలహాదారు 2అనిలా వావిళ్ళ రెడ్కో వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ 3 రఘునాథ్ రెడ్డి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్మెంట్4 శ్రీరామ్ కర్రీ డైరెక్టర్ తెలంగాణ ప్రభుత్వ మీడియా అండ్ కమ్యూనికేషన్స్ 5 సూర్యదేవర ప్రసన్నకుమార్ తెలంగాణ శాసనమండలి సలహాదారు 6 ఆదిత్యనాథ్ దాస్ నేటిపారుదల జల వనరుల సలహాదారు 7 శ్రీ ఆంజనేయ రెడ్డి బుద్ధవనం ప్రాజెక్టు మెంటార్ 8 శ్రీనివాస రాజా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు 9 ఎడవల్లి వెంకటస్వామి... తెలంగాణ రాష్ట్ర నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు.తెలంగాణను ఆంధ్ర వలసవాదులకు తాకట్టు పెడుతున్న రేవంత్ రెడ్డి నీటి విషయంలో తెలంగాణకు ఎలా న్యాయం చేయగలుగుతాడని ఆయన ప్రశ్నించారు.తెలంగాణ ప్రజలను తెలంగాణ రైతాంగాన్ని తీవ్రంగా మోసం చేస్తున్న రేవంత్ రెడ్డికి ప్రజలు గుణపాఠం చెపుతారని పేర్కొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష కు వినతిపత్రం

అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలిప్రతి జర్నలిస్టుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్ సౌకర్యం కల్పించాలి
– టిడబ్ల్యుజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:



జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యుజెఎఫ్) పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పోగుల విజయకుమార్ డిమాండ్ చేశారు. సోమవారం టిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కు వినతిపత్రం అందించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు,జిల్లా ఇంచార్జి వల్లాల జగన్ లు మాట్లాడుతూ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు.జర్నలిస్టులందరికి వెంటనే ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టులకు కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టి,ఉద్యోగుల మాదిరిగా ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో అమలయ్యేలా కృషి చేయాలని అన్నారు. కొత్త అక్రిడిటేషన్ కార్డులను అందజేయడంలో మీడియా అకాడమీ విఫలమైందని, ఇప్పటికే రెండుసార్లు వాయిదా వేసిందని,వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త కార్డులివ్వాలని అన్నారు.ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని అన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని, ప్రత్యేక రక్షణ చట్టాన్ని తేవాలని అన్నారు. అర్హత ఉన్న చిన్న, మధ్య తరహా పత్రికలు ఎంపానెల్మెంట్లో చేర్చాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులందరికీ ఉచిత బస్ సదుపాయం కల్పించాలని అన్నారు.రైల్వే పాసులను వెంటనే పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సుంక మహేష్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఫణి సుదర్శన్, నాయకులు ఇరుకుల్ల వీరేశం,సాబీర్ పాషా, సబ్బు సతీష్, చొప్పరి సుమన్,పూసాల రవి,జంగపల్లి సాగర్, సల్ఫాల ప్రశాంత్,శ్రీనివాస్,శోభన్,ప్రభాకర్ స్వామిలతోపాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# క్రిసెంట్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు

ప్రజాగొంతుక ప్రతినిధి //కాల్వ శ్రీరాంపూర్





కాల్వ శ్రీరాంపూర్ ఇప్పలపల్లి గ్రామ పరిధిలో గల క్రి సెంట్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎక్స్ ఎంపీపీ శ్రీ గోపగోని సారయ్య గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ ఫుడ్ ఫెస్ట్ కార్యక్రమంలో గోపగోని సారయ్య గౌడ్ తో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ సబ్బని రాయమల్లు క్రీసెంట్ పాఠశాలల అధినేత శ్రీ సయ్యద్ వజహతుల్ల అయాజ్ ,సీఈవో సయ్యద్ తాహా బిలాల్ ,ఎండి జమీరుద్దీన్, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా వచ్చే విద్యాసంవత్సరం లీడ్ గ్రూప్ తో అనుసంధానమైన ప్రతి తరగతి గది లో %ూ. జు. ణ% టీవీ తో డిజిటల్ విద్య విధానం అమలు చేస్తామని ప్రకటించారు.దీని వల్ల ప్రతి పిల్లవాడు నేర్చుకొనే విద్యా వి ధానంలో గణనీయమైన మార్పులు వస్తాయని అన్నారు.ఫుడ్ ఫెస్ట్ కార్యక్రమం ప్రాధాన్యత ను తెలియజేస్తూ ప్రస్తుత సమాజంలో పిల్లలు పెద్దలు అందరూ జంక్ ఫుడ్ కు అలవాటు పడుతున్నారని దీనివల్ల అనారోగ్య పాలవుతున్నారని మనం తీసుకునే ఆహారపు అలవాట్ల పట్ల జాగ్రత్త పడాలని, అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఇటువంటి తిను బండారాలకు పిల్లలు దూరంగా ఉండాలని సూచించారు. దీనిలోని భాగంగానే విద్యార్థులు సర్వతో ముఖాభివృద్ధి సాధించాలని మా పాఠశాలలో ఈ కార్యక్రమం నిర్వహించామని అన్నారు. కొంతమంది తల్లిదండ్రులు పిల్లలకి చిన్ననాటి నుండి చరవాణి పట్ల ఆకర్షితులు అయ్యేలా పెంచుతున్నారని అలాంటి వాటిని తగ్గించాలని అన్నారు. ప్రస్తుత సమాజం వంటలు చేసే నైపుణ్యానికి గిరాకీ పెరిగిందని,ప్రతి ఒక్కరు దీనిపైన కూడా అవగాహన పెంచుకొని ఈ రంగంలో కూడా రాణించడానికి కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు రకరకాల వంటకాలు స్వయంగా తయారు చేసుకుని వచ్చి ప్రదర్శించారు అందులో రకరకాల స్వీట్స్, మొక్కజొన్న గారెలు,రాగి జావా చికెన్ బిర్యాని ఆల్వా, మొలకలు చపాతిలు, పూరీలు, ఉగాది పచ్చడి, హరీస్, మొక్క జొన్న గుడాలు, నువ్వులు పల్లీలు పేలాలతో తయారుచేసిన లడ్డులు తదితర 110 రకాల వంటకాలు ప్రదర్శించారు. కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరు వీటిని స్వీకరించి తమ బాల్యపు అనుభూతులను నెమర వేసుకొని చిన్నారులను అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు ఇంకా ఎన్నో చేయాలని వారు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ జిల్లా నాయకులు మునీర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాజన వేనా సదయ్య పెగడపల్లి మాజీ సర్పంచ్ ఆరెల్లి సుజాత రమేష్ మాజీ మార్కెట్ చైర్మన్ జిన్నా రామచంద్ర రెడ్డి, ఏం సి మెంబర్స్, పింగిలి మల్లారెడ్డి. తదితరులు మరియు పాఠశాల ప్రిన్సిపల్ నజీర్ వైస్ ప్రిన్సిపల్ జాఫర్ జర్నలించార్జ్ ఫర్జానా విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

ప్రజా గొంతుక ఎలిగేడు



ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన ముంజపల్లి అంజయ్య సన్నాఫ్ మల్లయ్య 73సం,, కుల వృత్తి చేసుకొని జీవిస్తున్నాడు ఆమె భార్య అయిన ముంజంపల్లి కమలమ్మ 65సం,, కొన్ని సంవత్సరాల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి పనినులు పనిచేయ చేస్తూ కమలమ్మను హాస్పిటల్ కు తీసుకు వెళ్తుండేవారు దాదాపు సంవత్సరం నుండి అంజయ్యకు కడుపు నొప్పి కాళ్ళ వాపుల వ్యాధులతో బాధపడుతూ నిన్న 23.02.2025 రోజున త్రీవ్ర కడుపు నొప్పితో బాధపడుతున్న తన తండ్రి అంజయ్య హాస్పిటల్ తీసుకపోగా తన భార్య అయిన కమలమ్మకు ఖర్చులు ఎక్కువ అయినాయని తన కుమారుడికి నచ్చచెప్పి.24.02.2025 సోమవారం ఉదయం 5 గంటల సమయంలో నిద్ర లేచి రోజు వారి ఇంటి పనులు చేసి ఇది 6 గంటల సమయంలో అతని ఇంటి ఆవరణలో గల మామిడి చెట్టుకు నైలాన్ తాడుతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు తన భార్య పరిస్థితి ఆరోగ్య పరిస్థితి బాగాలేదని మనసులో పెట్టుకొని ఆలోచిస్తూ జీవితంపై విరక్తి చెంది కొన్ని ఆత్మహత్య చేసుకున్నాడు అని ఇందులో ఎవరిని ఇలాంటి అనుమానం లేద మృతుడు భార్య అయిన ముంజంపల్లి కమలమ్మ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని ఎస్ఐ జూలపల్లి సిహెచ్ సనత్ కుమార్ తెలిపారు.

# ధర్మ రక్షా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ధూప దీప నైవేద్యం కార్యక్రమం కొసాగిస్తాం - సలహాదారు కందుకూరి సైదులు.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) నల్గొండ జిల్లా: ఫిబ్రవరి :24



ధర్మ రక్షా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధూప దీప నైవేద్యం కార్యక్రమం కొనసాగిస్తామని ఫౌండేషన్ గౌరవ సలహాదారు కందుకూరు సైదులు అన్నారు. అనుముల మండలం కొట్టాల గ్రామంలో స్వయంభుగా వెలసిన భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయానికి ఫౌండేషన్ చైర్మన్ అనుముల నవీన్ కుమార్ ఆదేశాల మేరకు ఫౌండేషన్ తరపున ఆరు నెలలకు సరిపడా పూజా సామాగ్రి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కందుకూరి సైదులు మాట్లాడుతూ, ధర్మ రక్ష ఫౌండేషన్ ద్వారా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో శిథిలావస్థలో ఉన్నటువంటి లేదా ధూపదీప నైవేద్యాలకు నోచుకోనటువంటి దేవాలయాలన్నింటికి నిత్య పూజలు జరపడం తమ లక్ష్యం అని అందుకు గ్రామస్తుల సహకారం తమకు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షులు చింతకాయల అంజి, పూజారి చింతకాయల మల్లికార్జున్, త్రిపురారం మండల ప్రధాన కార్యదర్శి గండికోట గోపీనాథ్, ప్రభుత్వ ఉపాధ్యాయురాలు మంగ రమేష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో సిసి రోడ్ నిర్మాణం

రాచకొండ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి ఎన్నారై మండల విశ్వనాథ్ చేయుత ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్





సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండలోని శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవాలయం వద్ద చౌటుప్పల్ మండలం దామెర గ్రామానికి చెందిన మండల విశ్వనాథ్ సంగీత దంపతులు (ఎన్ఆర్ఐ)తమ సొంత నిధులతో శివలింగం చుట్టూ 60 వేల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణం చేశారు.స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి భక్తుడైన విశ్వనాథ్ సంగీత దంపతులు స్వదేశానికి వచ్చిన ప్రతిసారి స్వయంభూ శివలింగమును సందర్శించి పూజలు నిర్వహిస్తుంటారు.దేవాలయం అభివృద్ధికి తమ వంతు చేయూతను అందించాలని ఉద్దేశంతో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టారు.ఆలయ అభివృద్ధికి మరింత సహకారం అందిస్తానని విశ్వనాథ దంపతులు తెలిపారు. దేవాలయం వద్ద సిసి రోడ్డు నిర్మాణం చేసిన విశ్వనాథ్ సంగీత దంపతులను ఆలయ ప్రతినిధులు అభినందించారు.



# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి

ప్రజా గొంతుక ఎలిగేడు

ఉమ్మడి మెదక్ నిజాంబాద్ కరీంనగర్ అదిలాబాద్ పట్టభద్రు నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రెడ్డి నీ శాసన మండలికి పంపిస్తే పట్టపద్రులకు పరిష్కారం చేస్తుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఎలిగేడు మండలం కేంద్రంలో ఉన్న పట్టబద్ధుల ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సామా రాజేశ్వర్ రెడ్డి యూత్ రాష్ట్ర నాయకుడు సంతోష్ రావు మాయ సర్పంచులు , వెంకటేశ్వరరావు, బాలుసాని పరశురాములు గౌడ్ తిరుపతి గౌడ్ బూర్ల వెంకట సత్యం అమ్ముల రమేష్ ను పాల్గొన్నారు

# సింగిల్ బెడ్ రూమ్ నిర్మాణ పనులు యుద్దప్రతిపాదకన పూర్తి చేయాలి

కాలనీ లో మౌళిక వసతులు ఏర్పాటు చేయాలి రాష్ట్ర హౌజింగ్ ఎండి విపి గౌతమ్

ప్రజాగొంతుక న్యూస్ హుజూర్ నగర్



రామస్వామి గుట్ట వద్ద సింగిల్ బెడ్ రూమ్ నిర్మాణ పనులు యుద్ధప్రతిపాదకన పూర్తి చేసి పేదవారి సొంత ఇంటి కల నిజం అయ్యేలా చూడాలని రాష్ట్ర హౌజింగ్ ఎండి విపి గౌతమ్ అన్నారు. సోమవారం హుజూర్నగర్ హౌజింగ్ కాలనీని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి రాష్ట్ర హౌజింగ్ ఎండి విపి గౌతమ్ సందర్శించారు. ఈ సందర్బంగా హౌజింగ్ ఎండి మాట్లాడుతూ 135 బ్లాక్ లలో 2160 సింగిల్ బెడ్ రూమ్ నిర్మాణ పనులు మొదలు పెట్టడం జరిగిందని ఇప్పటి వరకు 88 బ్లాక్ లలో 1408 ఇండ్లు పూర్తి చేయటం జరిగిందని తెలిపారు. తదుపరి హౌజింగ్ కాలనీ మొత్తం తిరుగుతూ, నిర్మాణ పనులు పరిశీలించి కాలనిలో రోడ్లు, త్రాగునీరు, డ్రైనేజి, విద్యుత్ లైన్స్, ట్యాంక్స్ (ఎస్ టి పి )లాంటి మౌళిక వసతులు త్వరగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.మిగిలిన ఇండ్లు ఎక్కువ సిబ్బందిని,కూలీలను నియమించుకొని నిర్మాణాలను రెండు నెలలో పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేసే విదంగా చూడాలని అధికారులను, కాంట్రాక్టర్ ని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ శ్రీనివాస్ లు, హౌజింగ్ ఎస్ ఈ వెంకటదాస్ రెడ్డి,పిడి ధర్మారెడ్డి, ఎఈ సాయిరాం రెడ్డి , మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి,వర్క్ ఇన్స్ పెక్టర్ అబ్దుల్లా, కాంట్రాక్టర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# గురుకుల కళాశాలలో వీడ్కోలు సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణ బంగారుగడ్డలోని తెలంగాణ గురుకుల (బాలికల)పాఠశాల మరియు కళాశాల లో సోమవారము నాడు సీనియర్ ఇంటర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఇందులో సీనియర్ ఇంటర్ విద్యార్థులు తమకు పాఠశాలలతో ఉన్న అనుబంధం మరియు బంధం గురించి మాట్లాడారు.పాఠశాలలో తమస్మృతులను నెమరు వేసుకున్నారు.ఉన్నత శిఖరాలను చేరుకునే దానికి పునాదులను వేసిన పాఠశాలను ఉపాధ్యాయులను సహ విద్యార్థులను ఎప్పటికీ మరువమని భావోద్వేగానికి గురైయ్యారు. భవిష్యత్తులో సమాజంలో ఎలా మసులుకోవాలని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు సందేశాన్ని ఇవ్వడం జరిగింది ఇలా ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది

# కుంభమేళా త్రివేణిసంఘుమపవిత్రనీళ్ళపంపిణీ


ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుంభమేళా ప్రయోగరాజ్ త్రివేణి సంగమం నుండి తెచ్చిన పవిత్రమైన జలాలను 50 మిల్లీమీటర్ల చొప్పున బాటిల్స్ నింపి 1500 మంది భక్తులకు జిల్లా పరిషత్ హై స్కూల్ సూరారం విద్యార్థులకు భక్తులకు అందిచిన కోలా రవీందర్ ముదిరాజ్.ఇలాంటి బృహత్తర కార్యక్రమం చేపట్టిన రవీందర్ ముదిరాజ్ ను పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ను పారదర్శకంగా నిర్వహించాలి..





ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: శాసనమండలి ఎన్నికల పోలింగ్ మన పెద్దపల్లి జిల్లాలో పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.ఈ నెల 27న జిల్లాలో నిర్వహించనున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సోమవారం ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ నిర్వహణ పై శిక్షణ కల్పించారు.ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో ప్రతి ఒక్కరికి అనుభవం ఉందని, ఎక్కడా తేలికగా తీసుకోకుండా ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. జిల్లాలో పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 36 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 14 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, నిబంధనలు పాటిస్తూ పోలింగ్ సజావుగా జరపాలని అన్నారు. పోలింగ్ విధుల పట్ల ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని, శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు.జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరికి ఓటర్ స్లిప్ పంపిణీ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు శాసనమండలి ఎన్నికల పోలింగ్ జరుగుతుందని అన్నారు.ఫిబ్రవరి 26న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి వచ్చి పోలింగ్ డ్యూటీ అలాట్మెంట్ ఆర్డర్ తీసుకొని సంబంధిత పోలింగ్ కేంద్రం సిబ్బందితో కలిసి పోలింగ్ సామాగ్రి తీసుకోవాలని అన్నారు. అవసరమైన మేర సరైన బ్యాలెట్ పత్రాలు, ఓటరు జాబితా, ఇతర ముఖ్యమైన పోలింగ్ సామాగ్రి చెక్ లిస్ట్ తయారు చేసుకొని అన్ని అందుబాటులో ఉన్నాయో లేదో ఒకటికి రెండుసార్లు పరిశీలించాలని అన్నారు. పోలింగ్ కేంద్రం పరిసరాలను చెక్ చేసుకోవాలని ,100 మీటర్ల రేడియస్ లో ఎన్నికలను ప్రభావితం చేసేలా ఎటువంటి ప్రచారం జరగడానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద డమ్మీ బ్యాలెట్ అతికించాలని, పోలింగ్ కేంద్రాల్లో సీసీటీవీ కెమెరా లేదా వెబ్ కాస్టింగ్ ద్వారా సర్వే లెన్స్ చేయాలని అన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు లైన్లో వచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని, దివ్యాంగులు వృద్ధులు గర్భిణీ స్త్రీలు ప్రాధాన్యతతో ఓట్లు వేసే విధంగా చూడాలని, 100 మీటర్ల పరిధిలో ఓటర్ సహాయ కేంద్రానికి హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్ ను గుర్తించి, జాబితాలో అతని పేరు చెక్ చేసుకోవాలని, ఎడమచేతి చూపుడు వేలుకి ఇంక్ పెట్టాలని అన్నారు. పోలింగ్ లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు పాస్పోర్ట్ డ్రైవింగ్ లైసెన్స్ పాస్ బుక్ , పాన్ కార్డు ఆధార్ కార్డు, పెన్షన్ డాక్యుమెంట్, జాతీయ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డ్, యూడి ఐడి, హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు గుర్తింపు కోసం ఓటర్లు తమ వెంట తీసుకుని రావాల్సి ఉంటుందని అన్నారు. పోలింగ్ నాడు ఉదయం ఖాళీగా ఉన్న బ్యాలెట్ బాక్స్ ను ఏజెంట్లకు చూపించాలని, గ్రీన్ పేపర్ లో ఏజెంట్ల సంతకాలు తీసుకుని సీజ్ చేయాలని, బ్యాలెట్ బాక్స్ పై పోలింగ్ కేంద్రం వివరాలు ఉండే విధంగా పేపర్ అతికించాలని, ఓటర్ సీక్రసి కాపాడేందుకు వీలుగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ నాడు ప్రతి రెండు గంటలకు ఒకసారి అంటే 10 గంటలకు, 12 గంటలకు, 2 గంటలకు, పోలింగ్ ముగిసిన తరువాత 4 గంటలకు పోలింగ్ వివరాలను ప్రకటించాలని, సెక్టర్ అధికారులు ఈ బాధ్యతను తీసుకోవాలని అన్నారు. సాయంత్రం నాలుగు గంటల వరకు ఓటర్ స్లిప్పులు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఓటు వేసే అవకాశం కల్పించాలని, 3.55 గంటలకు 4 గంటలకు పోలింగ్ ముగుస్తుందని ప్రకటించాలని అన్నారు.చివరి ఓటర్ ఓటు వినియోగించుకున్న తర్వాత నిబంధనలు ప్రకారం బ్యాలెట్ బాక్సులను మూసివేసి సీల్ చేయాలని, ప్రతి ఒక్క సిబ్బంది తన మాన్యువల్ ను ఒకటికి రెండు సార్లు పరిశీలించు కోవాలని , విధులను పక్కగా నిర్వహిస్తూ ప్రశాంతంగా ఓటింగ్ జరిగేలా చూడాలని అన్నారు.ఈ శిక్షణా కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో అదనపు కలెక్టర్ డి.వేణు, ఏ ఆర్ ఓ లు గంగయ్య, సురేష్ , తాహసిల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సర్వేయర్ల రికార్డుల నిర్వహణ పటిష్టంగా చేయాలి...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:భూముల సర్వే సరిహద్దు రికార్డుల నిర్వహణ పటిష్టంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లాలోని సర్వేయర్ల కు నూతనంగా 8 ల్యాప్ టాప్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సర్వేయర్లు పని తీరు మెరుగు పర్చుకోవాలని, వారి నాణ్యమైన పనితీరుకు దోహదపడే విధంగా నూతనంగా అందించిన 8 ల్యాప్ టాప్ లను వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్ శ్రీనివాసులు, సర్వేయర్లు అనిల్, సునీల్, నరేష్, శ్రీనివాస్ కృష్ణప్రియ ,రాధిక, రాజశేఖర్, చారి ,రఘుపతి , సాయి చరణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 25న గైనకాలజిస్ట్ పోస్టులకు భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహణ..

## జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:ఫిబ్రవరి 25న గైనకాలజిస్ట్ పోస్టులకు భర్తీకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహణ జరుగుతుందని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో గల తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న 2 సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ (గైనకాలజిస్ట్) , కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు ఫిబ్రవరి 25న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని అన్నారు. ఆసక్తి గల వైద్యులు తమ యొక్క దరఖాస్తు బయోడేటా తో పాటు అన్ని విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్ల తో పాటు జిరాక్స్ ప్రతులు ఒక సెట్ తో హాజరు కావాలని, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులు (గైనకాలజిస్ట్) కు నెలకు లక్ష రూపాయల వేతనం ఉంటుందని , ఇతర వివరాలకు 8499061999 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




# యునెస్కో అంతర్జాతీయ మాతృభాషా

## సదస్సులో పెద్దపల్లి ముద్దుబిడ్డ మల్లారెడ్డి..



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :ఫ్రాన్స్ దేశం పారిస్ నగరంలోని యునెస్కో ప్రధాన కార్యాలయంలో ఈనెల 24 నుండి 26 తేదీలలో జరుగుతున్న అంతర్జాతీయ మాతృభాషా రజితోత్సవ సదస్సులో పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కొమిరె గ్రామం వాసి డా, కొత్తిరెడ్డి మల్లారెడ్డి పాల్గొని తన పరిశోధనాంశాన్ని ప్రెజెంటేషన్ చేసారు. డా. మల్లారెడ్డి మాట్లాడుతూ,, యునెస్కో ప్రపంచ వ్యాప్తంగా 8324 భాషలను గుర్తిస్తే అందులో సుమారు ఐదవ వంతు భాషలు భారతదేశంలో మాట్లాడుతూన్నారని అన్నారు. మన ఇండియా కేవలం 22 భాషలను మాత్రమే అధికారిక భాషలుగా గుర్తించి భారతరాజ్యాంగ 8వ షెడ్యూల్డులో చేర్చగా ఆ భాషల్లో మాత్రమే అధికారిక కార్యక్రమాలు, విద్యాబోధన నిర్వహించ బడుతున్నాయి. ముఖ్యంగా 2047 లోగా భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఏర్పడబోతున్న క్రమంలో భారతరాజ్యాంగం కల్పించిన ప్రధాన హక్కులు సమానత్వం, వాక్కు స్వాతంత్ర్యం మరియు అందరికి సమాన విద్యావకాశాలు షెడ్యూలులో లేని, పరిపాలనకు దూరంగా ఉన్న భాషలకు అందుబాటులోకి తీసుకు రావడమే తన పరిశోధన లక్ష్యమని మల్లారెడ్డి పేర్కొన్నారు. యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్ ఫేస్ (యు.పి.ఐ) తరహాలో యూనిఫైడ్ లాంగేజ్ ఇంటర్ఫేస్ (యు.ఎల్. ఐ) రూపకల్పన ద్వారా ఇది సాధ్యమవుతుందని పేర్కొన్నారు. దానికి ప్రభుత్వం సహకారం అందించాలని, పరిశోధకులు, భాషావేత్తలు మరియు సాంకేతిక నిపుణులు కలసి కృషి చేస్తే, ఇది సాధ్యమవు తుందని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల నుంచి సుమారు 400 వందల మంది ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొన్నారు.డా. కొత్తిరెడ్డి మల్లారెడ్డి యునెస్కో సదస్సులో పాల్గొన్న సందర్భంగా కొమిరె గ్రామస్తులు, ప్రిన్సిపాల్ డా. పి ఇందిరాదేవి, టి.జి.సి.జి.టి.ఎ. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె సురేందర్ రెడ్డి, ఎస్ ఆర్ ఆర్ ఐడి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ, అకాడమిక్ కోఆర్డినేటర్ కె లింగారెడ్డి, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ బి రేణుక, స్టాఫ్ సెక్రెటరి కె నరెందర్ అధ్యాపకులు డా.జె.సరళఝాన్సీ, డా.జి.ఓదెలు, హెచ్.పల్లవి, డా.బి.సుమలత, వి.రమ, ఐ.మంగమ్మ, డా.బి.మహిపాల్ రెడ్డి, డా.వి.స్వరూపారాణి, డా.జి.స్వప్న, ఎ.శ్రీధర్ విద్యార్థినీ విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# ఘనంగా ప్రారంభమైన సిద్దులగుట్ట బ్రహ్మోత్సవాలు...





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలంలోని కొడవటూరు శ్రీ సిద్దేశ్వర స్వామి సిద్దుల గుట్ట ఆలయంలో మహాశివరాత్రి శివ పార్వతుల కళ్యాణాన్ని పురస్కరించుకొని ప్రముఖ పుణ్యక్షేత్రమైన సిద్దుల గుట్టలో సోమవారం ఉదయం 9 గంటలకు గంగపూజ, రిత్వికరణము, ఆవాహన రేవతి పూజ, పంచామృత శత రుద్రాభిషేకం, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ సాయంత్రం ఏడు గంటల నుంచి 9 గంటల వరకు శత రుద్రాభిషేకము, మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినియోగం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్దుల గుట్ట చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, పాలకమండలి సభ్యులు, దేవాదాయ కార్య నిర్వహణ అధికారి చిందం వంశీ, సిద్దలగుట్ట ప్రధాన పూజారి ఓం నమశివాయ, అర్చక బృందం సభ్యులు, జర్నలిస్టు మిత్రులు,పలు ప్రాంతాల నుంచి విచ్చేసిన సిద్దేశ్వర స్వామి భక్తులు తదితరులు ఉన్నారు.





# భక్తులకు ఇబ్బందులు కలగొద్దు..

## ఏర్పాట్లు పగడ్బందీగా ఉండాలి..



ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. సోమవారం మహాశివరాత్రి జాతరను పురస్కరించుకొని జిల్లాలోని బచ్చన్నపేట మండలం కొడవటూరు సిద్దేశ్వర స్వామి దేవస్థానం లో జరిగే శివపార్వతుల కళ్యాణం ఏర్పాట్లను ఏసిపి పండరి నితిన్ చేతన్, తో కలిసి అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఆలయ కార్య నిర్వహణ అధికారి వంశీ ఆధ్వర్యంలో తాగునీరు,మరుగుదొడ్లు, పార్కింగ్ ప్రదేశాలు శానిటేషన్ పనులను సమీక్షిస్తూ భక్తులను రద్దీని దృష్టిలో పెట్టుకొని సౌకర్యాలను మెరుగుపరిస్తూ,ఎటువంటి ఇబ్బందులు రాకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు,కళ్యాణ మండపం ప్రదేశాన్ని పరిశీలిస్తూ శివ కళ్యాణం వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టాలన్నారు ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించాలన్నారుదేవాలయ ప్రాంగణంలో వాహనాలను నిలుపుదల చేయనీయరాదని పోలీసు అధికారులకు సూచిస్తూ భక్తుల రద్దీని క్రమబద్ధీకరించాలన్నారుఅంతకుముందు శ్రీ సిద్దేశ్వర స్వామిని అధికారులు దర్శించుకోగా ఆలయ పండితులు ఆశీర్వచనం అందజేసి శాలువాలతో సత్కరించారు తీర్థ ప్రసాదాలు అందజేశారుఅదనపు కలెక్టర్ వెంట ఆర్డీవో గోపి రామ్, తాసిల్దార్ ప్రకాష్ రావు, సీఐ అబ్బయ్య, దేవస్థానం చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, ఎస్సై ఎస్.కె హమీద్, పంచాయతీ కార్యదర్శి రేవతి, ఆలయ ప్రధాన అర్చకులు, ఓం నమశ్శివాయ, భాను ప్రకాష్ రెడ్డి, కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 8న జాతీయ లోక్ అదాలత్...



ప్రజా గొంతుక/జనగామ జనగామ జిల్లా న్యాయసవాధికార సంస్థ జనగాం( కోర్ట్) సోమవారం రోజున జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ చైర్మన్ ప్రధాన న్యాయమూర్తి డి. రవీంద్ర శర్మ ఆదేశానుసారం... జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి ,సీనియర్ సివిల్ జడ్జ్ సి. విక్రమ్ ఆధ్వర్యంలో... 8/3 /25న జరగబోయే జాతీయ లోక్ అదాలత కు సంబంధించి జనగాం (కోర్టు) న్యాయవాదులతోను, పోలీసు వారితోను విడివిడిగా సమావేశము నిర్వహించడం జరిగినది... జిల్లా న్యాయ సేవధికారి సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ సి. విక్రమ్ మాట్లాడుతూ... 8/ 3 /25న జరగబోయే జాతీయ లోక్యతలకు అందరూ సద్వినియోగం చేసుకోవాలి రాజీ పడతగ్గా క్రిమినల్, సివిల్ కేసులలో న్యాయవాదులతో పాటు కక్ష దారులు సామరస్యంగా ఎక్కువ మొత్తంలో సెటిల్ చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎలగందుల చంద్ర ఋషి మాట్లాడుతూ... జనగామ నుండి న్యాయవాదులు ఎక్కువ మొత్తంలో ఈ జాతీయ లోక్ అదాలత్ లో సెటిల్ చేసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్స్ సివిల్ జడ్జ్ సి. విక్రమ్ తో పాటు సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి ఈ. సుచరిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కుమారి జి శశి, సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, గవర్నమెంట్ లీడర్స్ ,అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ ,ఏజీపీలో తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పోలీస్ ఆఫీసర్లతో జరిగిన సమావేశంలో డిసిపి బి. రాజమహేంద్ర నాయక్ పోలీస్ డిపార్ట్మెంట్ తరఫునుండి ఎక్కువ క్రిమినల్ కేసులలో కక్ష దారులు సామరస్యంగా పరిష్కరించుకునే విధంగా మా పోలీస్ వారు సహకరిస్తారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి. విక్రమ్ తో పాటు సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి ఈ. సుచరిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కుమారి జి శశి, డిసిపి బి. రాజమహేంద్ర నాయక్, ఏసిపి, పిసి నితిన్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ హరిచంద్ర ప్రసాద్, ఏసీపీలు , ఎస్ హెచ్ ఓ లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# అనారోగ్యంతో ధరణి పాలకవర్గ సభ్యురాలు మృతి...



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం : బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డిపల్లికి చెందిన ఇమ్మడి కిష్టమ్మ ధరణి మహిళా మ్యాక్స్ బచ్చన్నపేట ఏరియా పాలకవర్గ సభ్యురాలుగా పని చేస్తుంది. ఇటీవలే అనారోగ్యనికి గురై సోమవారం మృతి చెందింది. వ్యవస్థాపన అధ్యక్షులు పన్నీరు సత్యం, అధ్యక్షురాలు బైరి రజిత మాట్లాడుతూ... 25 సంవత్సరాలుగా ధరణి మహిళ మ్యాక్స్ పొదుపు సంఘానికి చేసిన సేవలు మరువలేమని అన్నారు. తమ గ్రామంలో ధరణి ఏర్పడిన వాటి నుండి కిష్టమ్మ సంఘంలో క్రియాశీలకంగా పనిచేసేదన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి తమ కృషి తోడ్పడిందన్నారు. బచ్చన్నపేట కార్యాలయంలో సంఘానికి ఆమె చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ నివాళులు అర్పించారు.